
అనుదినం జనస్వరం


నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 వరంగల్ హనుమకొండ | జయశంకర్ భూపాలపల్లి జనగామ, హబూబాబాద్ ములుగు

శనివారం 07.01.2023





పోలీస్‌శాఖలో 'వ్యవహారాలు'



- వివాహేతర సంబంధాలతో అప్రతిష్ట...
- తాజాగా ఇద్దరు సీఐల సస్పెన్షన్...

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్‌శాఖలో పలువురు పోలీస్ అధికారుల వివాహేతర సంబంధాల వ్యవహారాలు చర్చనీయాంశంగా మారాయి. గీసుగొండ సీఐ, దామెర ఎస్సైల సస్పెన్షన్ అనంతరం తాజాగా ఇద్దరు సీఐల సస్పెన్షన్‌లతో పోలీస్‌శాఖ అప్రతిష్టపాలవుతోంది. గతంలో ఓ సీఐ మరో సీఐ భార్యతో వివాహేతర సంబంధాలు కొనసాగించడాన్ని సదరు సిఐ రెడ్ హ్యాండెడ్‌గా పట్టించిన విషయం విధితమే. తాజాగా గీసుగొండ సీఐ, దామెర మహిళా ఎస్సైతో వివాహేతర సంబంధం కొనసాగించడంపై సదరు ఎస్సై భర్తనే పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడం గమనార్హం. ఇలాంటి వ్యవహారాలు కమిషనరేట్ లో మరిన్ని ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. పోలీసు శాఖలో సంబంధిత కుటుంబసభ్యులే ఫిర్యాదు చేస్తుండడంతో చర్యలు తీసుకోక తప్పని పరిస్థితి నెలకొంది. వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి గీసుకొండ సీఐ, దామెర ఎస్సైలపై సస్పెన్షన్ వేటు వేసినా ఇలాంటి అధికారులు మరికొందరున్నారన్న ప్రచారం జరుగుతోంది. పలువురు పోలీస్ అధికారుల ప్రవర్తన విమర్శలకు దారితీస్తోంది. అయితే పోలీస్ శాఖలో ఇటీవల మహిళల నియామకం గణనీయంగా పెరిగింది. ఎస్సైలు, కానిస్టేబుళ్ల నియామకాల్లో మహిళలు పెద్ద సంఖ్యలో నియమితులయ్యారు. ఈ క్రమంలో పలువురు పోలీస్ అధికారుల నుండి మహిళా సిబ్బందికి లైంగిక వేధింపులు తప్పడం లేదు. పోలీసు అధికారులపై నేరుగా ఫిర్యాదు చేస్తే ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని భయపడుతున్న మహిళా సిబ్బంది చాలా మంది ఫిర్యాదు చేయడానికి ముందుకు రావట్లేదని తెలిసింది. ఒకవైపు అధికారులు, మరోవైపు తోటి కానిస్టేబుళ్ల లైంగిక వేధింపులతో మహిళా సిబ్బందికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాజాగా పోలీసు కమిషనరేట్‌లో అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకుంటుండడంతో బాధిత మహిళలు సైతం ముందుకు వచ్చి ఫిర్యాదులు చేసే అవకాశం లేకపోలేదు.

ప్రమాదాలు జరగకుండా చూడాలి : ట్రాఫిక్ ఏసీపీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ ఏసీపీ మధుసూదన్ డ్రైవర్లకు సూచించారు. శుక్రవారం ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీలో 100మంది ఆర్టీసి డ్రైవర్లు, 'సేఫ్టీ వార్డెన్లకు 'రక్షణ' అనే కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బస్సు నడిపేటప్పుడు మద్యం తాగి నడుపొద్దన్నారు. ప్రయాణికులను బస్‌బేలలో బస్‌లను నిలిపి ఎక్కించుకోవాలన్నారు. ప్రయాణీకులు పుట్‌బోర్డుపై నిలబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రయాణీకుల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు. బస్ మైలేజీ కాకుండా ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి ఆర్టీసికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ బాబులాల్, ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ సుధ పరిమళ, డిఎం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మాజీ నక్సలైట్ చర్యలు భగ్నం

- జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రాం సింగ్ జి పాటిల్

నవతెలంగాణ - ములుగు

ఇద్దరు యువకులను మావోయిస్టు పార్టీలో చేరేలా ప్రేరేపించిన మాజీ నక్సలైట్ చర్యలను భగ్నం చేసి మాజీ మావోయిస్టుల పాటు ఇద్దరు యువకులను చాకిచక్యంగా పట్టుకున్నట్లు జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రాంసింగ్ జి పాటిల్ తెలిపారు. శుక్రవారం ఏఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ సుధీర్ ఆర్ కేకన్ వివరాలను వెల్లడించారు. ఇద్దరు యువకులు మావోయిస్టు దళంలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారన్న సమాచారాన్ని విశ్వసనీయ వర్గాల ద్వారా అందుకున్న ఎస్పీ వెంటనే ఓఎస్డి గౌస్ ఆలం కు తెలిపారు. ములుగు ఎస్ఐ బి ఓంకార్ యాదవ్ నేతత్వంలో టీం ఏర్పాటు చేసి మావోయిస్టు పార్టీలో చేరేందుకు ప్రయత్నించిన ఇద్దరు యువకులతో పాటు ప్రేరేపించిన మాజీ నక్సలైట్ బొట్ల అశోక్‌ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మల్లంపల్లికి చెందిన బాలుగు గణేష్ , జాకారం గ్రామానికి చెందిన పుల్యాల నవీన్, మాజీ నక్సలైట్ బొట్ల అశోక్‌ను అరెస్ట్ చేసి వారి నుంచి విప్లవ సాహిత్యాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అశోక్ వ్యక్తిగత స్వార్థాలతో యువకులను తప్పుదోవ పట్టించాడని, గతంలో అతని పై నాలుగు క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిపారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని చెప్పారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఇలాంటి వ్యక్తుల అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దన్నారు. మావోయిస్టు భావజాలానికి అనుకూలంగా ప్రచారాలు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీఐ మేకల రంజిత్ కుమార్, ఓంకార్ యాదవ్, లక్ష్మారెడ్డిలు పాల్గొన్నారు.

వ్యాపారికి బెదిరింపులు.. ఆర్ఐ అరెస్ట్ ?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

గోల్డ్‌స్టోన్ వ్యాపారిని బెదిరించిన రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ సతీష్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి రంగనాథ్ ఆదేశాలతో సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సదరు వ్యాపారి ఫిర్యాదు మేరకు పోలీసు కమిషనర్ రంగనాథ్ వెంటనే స్పందించి ఆదేశాలు జారీ చేయడంతో సతీష్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిసింది. ఆర్ఐ సతీష్‌పై సస్పెన్షన్ వేటు పడే అవకాశమున్నట్లు సమాచారం.



సమస్యలు పరిష్కారినికే గ్రామ సదస్సు

- తహసిల్దార్ సత్యనారాయణ స్వామి

నవతెలంగాణ- ములుగు

రైతుల సమస్యలను పరిష్కరించెందుకే గ్రామ సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తెలిపారు. శుక్రవారం రామచంద్రాపురం, శివ తండ, ముద్దునూరు తండా, బుచ్చిరెడ్డిపల్లి, గ్రామాలలో రైతులు ఇచ్చినటువంటి దరఖాస్తులు తీసుకొని ఇప్పటివరకు 75 మందికి పాసుబుక్కులు ఇవ్వడానికి సిఫారసు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ విజేందర్ లతో పాటు గ్రామ సహాయకులు ద్వారా గ్రామసభ నిర్వహించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా మీసేవా సెంటర్ వాళ్ళని పిలిపించి వేలిముద్రలు కూడా అక్కడే వేయించారు. రెవెన్యూ సదస్సు జరుగుతున్న గ్రామాలలో అప్లికేషన్ ఆన్లైన్ చేశారు.



డీఎస్‌పీ... కోటి సంతకాల సేకరణ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో డీఎస్‌పీ(దళిత్ శక్తి ప్రోగ్రాం) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజు ఆదేశానుసారం శుక్రవారం కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ ,ఎస్టీల రాజ్య స్థాపనకు జరుగుతున్న 10,000పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర కి సంఘీభావంగా కోటి సంతకాల సేకరణను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోగిల జితేందర్. జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, మండల ప్రధాన కార్యదర్శి కుర్రి స్వామి, కోశాధికారి కండెసదయ్య, బీసీ సంఘం నాయకులు శెగ్గం రవి, ముస్లిం మైనారిటీ సభ్యులు, ఎండి రియాజ్, ఎండి అదిల్, మరుపట్ల రాములు, రవికాంత్, శివ పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి 'నవతెలంగాణ'

- పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే సమగ్ర దినపత్రిక నవతెలంగాణ అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలో నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్--2023 ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉన్నది ఉన్నట్టుగా నిక్కచ్చితంగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. ప్రతి నిత్యం ప్రజా సమస్యలను వెలికితీసే దినపత్రిక అని పేర్కొన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై అక్షర సత్యలు రాసే దినపత్రికలను కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల సారాంశాన్ని ప్రజల వద్దకు చేరవేస్తున్న పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మునవత్ నర్సింహానాయక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రెంటల గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, పార్టీ మండల మహిళా ఉపాధ్యక్షురాలు సరికొండ నవల, గణేష్ కుంట తండా సర్పంచ్ సుజాత నర్సింహ నాయక్, పెర్కవేడు సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు, ఎంపీటీసీ బండి అనూష రాజబాబు, కోఆప్షన్ అష్రాఫ్ పాషా, చందు రామ్, పొగులకొండ వేణు, ఉబ్బని సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.





స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమల్జేయాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసనలు

నవతెలంగాణ - ములుగు

స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నేషనల్ హెల్త్ మిషన్, ఐసీడీఎస్, మధ్యాహ్నం భోజనం, తదితర కేంద్ర స్థాయి స్కీంల రక్షణ కోసం, స్కీం వర్కర్లకు కనీస వేతనాలు, ఇతర హక్కుల సాధన కోసం దేశ వ్యాప్తంగా తలపెట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ములుగు మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు నిరసన, ధర్నా చేసి తహసీల్దార్ ఎం సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. అచ్చేదిన్ పేరుతో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం ఎనిమిదేండ్లలో స్కీంలను, స్కీం వర్కర్ల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్ఎం,గ్రామీణ ఉపాధి హామీ, ఐకేపీ వీఓఏలు, సర్వశిక్షా అభియాన్ తదితర 72 స్కీంలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్నాయన్నారు. దేశంలో కోటిమంది, రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లు 40 సంవత్సరాలకు పైగా పని చేస్తున్నారన్నారు. వీరిలో అత్యధికులు మహిళలు,బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారన్నారు. ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేరవేయడంలో స్కీం వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు సేవలందించి, కరోనాను కట్టడి చేయడంలో స్కీం వర్కర్లు ముఖ్యపాత్ర పోషించారన్నారు. అయినా వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రం వీరిని కేవలం వాలంటీర్లుగా భావించి గౌరవ వేతనం, ప్రోత్సాహకాల పేరుతో స్కీం వర్కర్ల శ్రమను దోచుకుంటున్నదన్నారు. సీఐటీయూ పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రయివేటీకరణ ఆపాలని తీర్మానం చేసిందన్నారు. సుప్రీం కోర్టు, కాగ్ నివేదిక,యూనిసెఫ్ లాంటి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ స్కీంల సేవలు బాగున్నాయని, ఇంకా బలోపేతం చేయాలని సూచించాయన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులు పెంచలేదని, ఉన్నదాంట్లో 60 శాతానికి తగ్గించి నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలాదేవి, రజిత, రమ, కవిత, అరుణ, సునీత, నాగమణి, మంజుల, మమత, రేణుక, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

వాజేడు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్ల హక్కులకు పరిరక్షణ చర్యలు తీసుకోవాలని దేశవ్యాప్త నిరసనలో భాగంగా వాజేడు మండలం తాసిల్దార్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీం వర్కర్లు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దబ్బకట్ల లక్ష్మయ్య మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, ఉపాధి హామీ , ఐకెపి,వివో ఏలు,సర్వ శిక్ష అభియాన్ తదితర 72 స్కీం లో దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు పనిచేస్తున్నారన్నారు. వాని సమస్యలను పరిష్కరించకుంటే ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వ్యకాస మండల కార్యదర్శి బచ్చల కష్ణ బాబు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం : స్కీం వర్కర్లలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అనుబంధ రంగాలు అయినా ఆశ వర్కర్లు ,అంగనవాడీ వర్కర్స్, మిడ్‌డే మీల్స్ కార్మికులు మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో యూడీసీ సమ్మయ్యకు అందజేశారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి కట్ల నరసింహాచారి మాట్లాడారు. వారికి కనీస వేతన చట్టం అమలు చేయకపోతే ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రేమ కుమారి, సడాలు,భిక్షావతి, ఎన్వి రమణ ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు మల్లమ్మ , సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని సీఐటీయూ మండల నాయకులు ఉపేంద్రాచారి, టి పద్మారానీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఎఫ్ కింద రిటైర్మెంట్ తర్వాత నెలకు రూ.10,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి యూనియన్ నాయకులు మోక్షారాణి, పద్మావతి, ఊర్మిళ,విజయలక్ష్మి, రాణి, భాగ్యమ్మ ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి తీగల ఆదిరెడ్డి, మండల నాయకులు సామ చంద్రారెడ్డి అంబాల మురళి సంఘీభావం తెలిపి పాల్గొన్నారు.

తాడ్వాయి : నేషనల్ హెల్త్ మిషన్, ఐసీడీఎస్, మధ్యాహ్నం భోజనం, తదితర కేంద్ర స్థాయి స్కీంల రక్షణ కోసం, స్కీం వర్కర్ల కు కనీస వేతనాలు రూ. 26 వేలం ఇవ్వాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు కే సరోజన, కురెందుల సమ్మక్క లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడి ఆశా మధ్యాహ్న భోజన స్కీం వర్కర్లు తో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబుకు అందజేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు జమున, రేణుక, రమ, బాణమ్మ, నిర్మల, సుమలత, రుక్మిణి, ఆదిలక్ష్మి, శ్రీకళ, వెంకటలక్ష్మి,ఆశాలు భాగ్య, సుధ, రాధ, కవిత పాల్గొన్నారు.

మహాదేవపూర్ : స్కీం వర్కర్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి తగదని స్కీం వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు కాలువపల్లి శారదా అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందించారు. ప్రభుత్వాలు స్కీం వర్కర్ల సేవలు గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. గౌరవ అధ్యక్షుడు కుమ్మరి చిన్న లక్ష్మయ్య తోపాటు వర్కర్లు చిర్ర మల్లమ్మ,చిర్ర వెంకటమ్మ,షాకేర బేగం, పార్వతి పాల్గొన్నారు.

ధనిక రాష్ట్రంలో అభివృద్ధి జాడేదీ !

- మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి

నవతెలంగాణ-భూపాలపల్లి

ధనిక రాష్ట్రమని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనిమిది సంవత్సరాలలో అభివద్ధి జాడలేదని, ప్రజా సమస్యలు పరిష్కరించకుండా రూ.1000 కోట్లతో సచివాలయ నిర్మాణం, రూ.450 కోట్లతో ప్రగతిభవ నిర్మాణం ఎందుకు చేపట్టారని మాజీ ఐఏఎస్ ఆకునూరు మురళి ప్రశ్నించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు నిరుపేదలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ భవేష్ మిశ్రాను కలిసి పేదలకు న్యాయం చేయాలని కోరారు. సంక్రాంతి లోపే డబుల్ బెడ్ రూమ్ లో పంపిణీ చేపడతానని కలెక్టర్ భవేష్ మిశ్రా హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీ ల్లో ఇచ్చిన రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల డబుల్ బెడ్ రూములు ఎందుకు నిర్మించలేదని కమిషన్ల కోసమే జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్టును ఏర్పాటు చేశారని ఆరోపించారు. జిల్లాలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ పంపిణీలో జాప్యం ఎందుకని అర్హులైన నిరుపేదలకు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్లు లేని నిరుపేదలకిచ్చిన హామీని సీఎం కేసిఆర్ తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో పేదోడికి కనీసం సొంతిళ్లు కూడా కట్టుకునే అదష్టం లేకుండా పోయిందని వాపోయారు.సిఎం కేసీఆర్ దుర్మార్గమైన పాలన చేస్తున్నారని రాష్ట్రంలో వందల మంది దొంగలు తయారయ్యారని ఆరోపించారు. ఎనిమిదేళ్ళ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజలను మోసం చేస్తూ వస్తున్నాయని మండిపడ్డారు. తాను జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నప్పుడే 2016లో నాణ్యతతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టామన్నారు. 2018లోనే పంపిణీ చేయాల్సిన ఇండ్లను ఇప్పటివరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. భూపాలపల్లి పట్టణంలో 30 సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో ఉంటున్నా, ఇంటి స్థలములు లేక చాలా అవస్థలు పడుతున్న నిరుపేదలకు ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం ఖాయమన్నారు. జయశంకర్ జిల్లాలో కాకుండా రాష్ట్రమంతా పర్యటిస్తూ పేద ప్రజల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండ్లు లేని నిరుపేదలు ధరావత్ శాంతి, రాజు, లావణ్య, మదనమ్మ, రవి, అనిల్, రమ, సారమ్మ, సురేష్ నాతోపాటు సుమారు 200 మంది పేదలు పాల్గొన్నారు.



పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో కంటి వెలుగు శిబిరాల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్ లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కంటి వెలుగు శిబిరాల నిర్వహణ స్థలాలను మెడికల అధికారులు ముందస్తుగా తనిఖీ చేసి, వాటి అనుకూలతను పరిశీలించాలని, ఏదైనా ఇబ్బందులు ఉంటే తెలుపాలని సూచించారు.కంటి వెలుగు క్యాంపుల నిర్వహణ ప్రజలు చేరుకునే విధంగా అనుకూలంగా ఉండాలని, అన్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు క్యాంపులు జరుగుతాయని, 25 బృందాలు జిల్లాలో పని చేస్తాయని, ప్రతి బృందంలో 8 మంది సభ్యులుంటారని తెలిపారు. క్యాంపుల నిర్వహణ సమీపంలో వైద్య బృందాలకు రాత్రి బస ఏర్పాట్లు చేయాలని అన్నారు. దీని కోసం సమీప గురుకుల పాఠశాలలో రెసిడెన్షియల్ హాస్టల్స్, పాఠశాలలు వినియోగించాలని అన్నారు. అవసరమైన దోమల తెర, బ్లాంకెట్ మొదలైన సామాగ్రి అందించాలని ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, జెడ్పి సీఈవో రఘువరన్, మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు , ఎం.పి.ఓ.లు , వైద్య అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

లైంగికదాడి కేసులో ఇద్దరు నిందుతులు అరెస్ట్

నవతెలంగాణ - కాటారం



లైంగికదాడి కేసులో నిందితులైన ఇద్దరిని అరెస్టు చేసి రిమాండు కు పంపినట్లు కాటారం డీఎస్పి జి రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. కాటారం పోలీస్ స్టేషన్ పరిధి కాటారం, జాదరావు పేట గ్రామాల్లో జరిగిన రెండు వేరు వేరు అత్యాచార కేసులలో జాదరావుపేట కాటారం గ్రామాలకు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. జాదరావుపేట గ్రామంలో అత్యాచారం చేసిన అదే గ్రామానికి చెందిన చీకట్ల మారుతిని, కాటారం మండల కేంద్రంలో అత్యాచారం చేసిన కనుకుట్ల శ్రీనును శుక్రవారం అరెస్టు చేసి వారి నుండి ద్విచక్ర వాహనం, రెండు సెల్ ఫోన్ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. డీఎస్పీ వెంట కాటారం ఎస్సై-2 సుధాకర్, సిబ్బంది ఉన్నారు

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి


నవతెలంగాణ-భూపాలపల్లి




రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలం మండలంలోని పంబాపూర్ గ్రామాలలో పలు అభివద్ధి పనులను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. పంబాపూర్ గ్రామంలోని సుద్దవాగుపై రూ.4కోట్లతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు. పంబాపూర్ గ్రామంలో రూ.20లక్షలతో అంతర్గత రోడ్లు నిర్మాణ పనులకు, దీక్షకుంటా గ్రామంలో రూ.42లక్షలతో దీక్షకుంటా నుంచి పంబాపూర్ గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం పంబాపూర్ లోభూ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి, సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంబాపూర్ గ్రామంలో ఉన్న భూ సమస్యకు సంబంధించి ఎమ్మెల్యే గ్రామస్తులు తన దష్టికి పలు మార్లు తీసుకుని వచ్చారని, సర్వే నెంబర్ 246 లో ఉన్న 500 ఎకరాల ప్రభుత్వ భూమి సర్వే నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న రైతులకు నిబంధనల మేరకు పట్టా భూమి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి ద్వారా ప్రజల వద్దకు వచ్చి రైతుల భూ సమస్య పరిష్కారమవుతాయని, దీని కోసం అవసరమైన సౌలభ్యాన్ని ధరణిలో కల్పించామన్నారు. గత నెలలో ఎమ్మెల్యేతో కలిసి రేగొండ మండలం రామన్నగూడెం గ్రామంలో 662,663 సర్వే నెంబర్ లో ఉన్న 400 మంది రైతులకు సంబంధించిన భూ సర్వే పూర్తి చేశామని తెలపారు. త్వరలో పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. కాటారంలో 501 సర్వే నెంబర్ లో 800 ఎకరాలు 600 మంది రైతులకు అందించేందుకు సర్వే చేపట్టామని, చిట్యాల మండలంలోని చైన్ పాక, నైన్ పాక నవాబ్ పేట్ గ్రామాల్లో సమస్యలను, రేగొండ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సమస్యలను, భూపాల పల్లి మండలంలోని గుర్రంపేట గ్రామ సమస్యల పరిష్కారానికి సైతం చర్యలు తీసుకుంటామన్నారు. భూ సమస్యల పరిష్కారం పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎవరికి రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. మీ సేవా లో దరఖాస్తు కూడా అవసరం లేదని తెలిపారు. ప్రతిరోజు సర్వే బందాలు 30 ఎకరాల వరకు సర్వే నిర్వహిస్తాయని, సర్వే నిర్వహణ తర్వాత మ్యాపింగ్ చేసి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి, వివరాలు ప్రజలకు తెలిపి అభ్యంతరాలు స్వీకరించి ధరణి లో నమోదు చేసి పట్టా పాస్ పుస్తకాలు అందిస్తామని తెలిపారు. జిల్లాలో ఉన్న 221 రెవెన్యూ గ్రామాలలో వచ్చే 4 మాసాలుగా కాలంలో పూర్తి స్థాయిలో భూ సమస్యల పరిష్కారం చేస్తామని కలెక్టర్ తెలిపారు. భూమి పట్టాలు తీసుకోవడం వల్ల రైతుబంధు సహాయం, బ్యాంకులలో రుణాలు అనేక సదుపాయాలు లభిస్తాయని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. క్యాబినెట్ సబ్ కమిటీ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని అన్నారు. ధరణి భూ సమస్యల పరిష్కారంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాష్ట్రస్థాయిలో 3వ స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల కేంద్రంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అభినందించారు. రాబోయే . 200ఏళ్లకు కూడా భూ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అటవీ గ్రామాల అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించి భూ సమస్యలు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఫారెస్ట్, రెవెన్యూ భూ సమస్యలు పరిష్కారం అయ్యేలా కలెక్టర్ నేతత్వంలో త్వరలోనే సమావేశాలు నిర్వహించి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. అటవీ ప్రాంతంలో బీటీ రోడ్డుల నిర్మాణానికి సహకరించిన కలెక్టర్‌కు ఎమ్మెల్యే కతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉన్న భూ సమస్యలు పరిష్కరించిన తర్వాత అటవీశాఖ రెవెన్యూ శాఖ వివాదాల్లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్, ఎంపీడీవో అనిల్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, ఎంపీపీ మండల లావణ్య పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కళ్లెపు రఘుపతిరావు, సెగ్గ సిద్దు, మండల విద్యాసాగర్‌రెడ్డి, వైస్ చైర్మన్ హరిబాబు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు

పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు రూ.3వేలకు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం జిలా కలెక్టరేట్ కార్యాలయ ఏఓ విజయభాస్కర్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ప్లేట్లు పట్టుకొని నిరసన తెలిపారు. జిల్లా కార్యదర్శి తోకల రవి పాల్గొని మాట్లాడారు. సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వాల విధానాలతో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశన్నంటుతున్నాయన్నారు.ఐదు సంవత్సరాలుగా మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపు ఊసే ఎత్తడం లేదన్నారు. ఎస్సీ కళాశాల హాస్టల్ విద్యార్థులకు ప్యాకెట్ మనీ మూడు సంవత్సరాలుగా ఇవ్వట్లేదన్నారు. ఏటా మెనూ తగ్గిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం పెట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. బీసీ కళాశాల హాస్టల్ విద్యా ర్థులకు దుప్పట్లు పంపిణీ చేయట్లేదన్నారు. గర్ల్స్ కళాశాల, హాస్టల్ లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వెంటనే విద్యారంగ సమ స్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో మంత్రుల రాకను అడ్డగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్, సాదు రాకేష్, బాలు, శివ కేశవ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

విధుల నుంచి తొలగించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు



వెలుగు అటెండెన్స్ యాప్‌ను సైతం పక్కదారి పట్టిస్తూ పాఠశాలకు డుమ్మా కొడుతున్న దేవనగర్ ప్రధాన ఉపాధ్యాయుడు బుచ్చయ్యను విధుల నుంచి తొల గించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి సంజీవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం డీఈఓ పాణినికి వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడారు. మంగపేట మండలం దేవనగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంకిడి బుచ్చయ్య 2022 జూన్ 15 నుంచి సెప్టెంబర్ వరకు 84 రోజులు పాఠశాల పని దినాలకు గాను 44 రోజులు పాఠశాలకు ఆలస్యంగా హాజరయ్యాడన్నారు. స్కూల్‌కి వచ్చి ఇతర పనులు ఉన్నాయని సొంత పనులు చేసుకుంటున్నాడని అన్నారు. అటెండెన్స్ యాప్‌లో ఇష్టారాజ్యంగా హాజరు వేసుకుంటున్నాడని ఆరోపించారు. విద్యా బోధన చేయకుండా పంచాయతీలు చేస్తు ఉపాధ్యాయ లీడర్ గా చలామణి అవుతున్నాడని, దీంతో విద్యార్థులకు నష్టం వాటిల్లుతోందని అన్నారు. విద్యా వ్యవస్థ పట్ల నిర్లక్షంగా వ్యవహరిస్తున్న సదరు ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోకుంటే దశల వారి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీసీ అభ్యర్థినే ప్రకటించాలి : బీసీ సంక్షేమ సంఘం

నవతెలంగాణ-చిట్యాల

వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీల అభ్యర్థిగా బీసీ అభ్యర్థిని ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలను అన్ని పార్టీలు విస్మరిస్తున్నాయని అన్నారు. స్వరాష్ట్రంలోనూ బీసీ ముఖ్య మంత్రి కాకుండా అన్ని పార్టీ లు అడ్డుకున్నాయని అన్నారు. బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని ఆరోపించారు. జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ రిజర్వేషన్లు లేకపోవడంతో బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలంతా ఏకమై పార్టీలకతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో గోల్కొండ కోటపై బీసీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా తమ సంఘం కృషి చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, వంజాల మధు గౌడ్, వడ్లకొండ పవన్, చిర్ర అశోక్, బండారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) రాష్ట్ర మహాసభ

నవతెలంగాణ-చిట్యాల

హైదరాబాదులోని పటాన్చెరువు జీఎంఆర్ కన్వెన్షన్ హాలులో ఈనెల 8, 9, 10 తేదీలోల్లో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ద్వితీయ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని జడ్పిటిసి గొర్రె సాగర్ టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన దర్శి వంశీకృష్ణ, సంఘం జిల్లా నాయకులు ఎర్రం సతీష్ పిలుపునిచ్చారు. సంబంధిత వాల్ పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ కార్యాలయంలో ఆవిష్కరించి వారు మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) అన్నారు. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకులు సుధాకర్, ఇన్చార్జి సర్పంచ్ ఆకుల రవీందర్, కోఆప్షన్ ఎండి రాజమహమ్మద్, మండల విలేకరులు ఆకుల హరీష్, బుర్ర చక్రపాణి,చింతల మహేందర్, చింతల రాజశేఖర్, సామల ధనంజయ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్' విజయవంతం చేయండి

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లచ్చయ్య యాదవ్

నవతెలంగాణ-మహాదేవపూర్

జర్నలిస్టుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల లచ్చయ్య యాదవ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో టీయూడబ్ల్యూజె, టీజేఎఫ్, ఐజేయు ఆధ్వర్యంలో నిర్వహించే ద్వితీయ మహాసభలు పదవ ప్లీనరీ కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 8 న జరిగే మహా సభలకు మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో తీయుడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ కషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి జమీల్, గౌరవ అధ్యక్షుడు శివకుమార్,కోశాధికారి ముబీన్,సీనియర్ పాత్రికేయు లు కే దారి ప్రవీణ్ కుమార్, గాదె రమేష్, జర్నలిస్టులు సాకేత్, సురేష్, రమేష్,మాజిద్, శివరాం, రాజు, అన్వర్, సాంబయ్య, రాజు, భాస్కర్ తోపాటు పలువురు పాల్గొన్నారు

టీడబ్ల్యూటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట



రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ యూనియన్(టీఎస్‌టి డబ్ల్యూటి) గోవింద రావుపేట్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కర్లపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో టీడబ్ల్యూటీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్ర గిరిజన సంక్షేమ గెజిటెడ్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు కల్తీ శ్రీనివాస్, మరియు సంఘం మండల అధ్యక్షులు రాళ్లపల్లి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి కంటెం రవికుమార్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ములుగు జిల్లా బాధ్యులు యాలం. ఆదినారాయణ, దయసాగర్, నర్సయ్య, కల్తీ. కష్ణమూర్తి, కోరం. నర్సయ్య యాప, సమ్మయ్య, శ్రీకాంత్, ముద్దబోయిన. మల్లయ్య, అశోక్, రాజు, డైప్యూటీ వార్డెన్ రాములు,జగపతి, సత్యనారాయణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.



తపస్ మండలశాఖ టేబుల్ క్యాలెండర్ విడుదల

నవతెలంగాణ -మహాముత్తారం

మహా ముత్తారం మండలంలో తపస్ మండలశాఖ ఆధ్వర్యంలో టేబుల్ క్యాలెండర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు బండారి రమేష్ మాట్లాడుతూ.. మండలంలోని పాఠశాలల యందు ఏకోపాధ్యాయులు ఉండడం వల్ల విద్యా ప్రమాణాలు పడిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మండల కార్యదర్శి శ్రీ కల్పన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, శరత్చంద్ర, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శంగా భారత రాష్ట్ర సమితి

- ప్రతిపక్షాల మాటలకు మోసపోవద్దు
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

నాడు టీఆర్ఎస్ ఉద్యమ పార్టీ గా ఆవిర్భవించి రాష్ట్రంలో జనరంజక పాలన కొనసాగించి నేడు భారత రాష్ట్ర సమితిగా దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ గ్రామంలో జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. నాటి నుండి నేటి వరకు కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలని కొత్త ఇండ్ల మంజూరులో కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని, అండగా ఉంటూ అభివృద్ధి చేస్తామని అన్నారు. పాత వర్గం, కొత్త వర్గం అనే బేధం లేదని అన్నారు. మన మధ్య చిచ్చు రాజేషి పబ్బం గడపాలనుకునే ప్రతిపక్షాలకు చెంప పెట్టులా ఐక్యత ప్రదర్శించాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలతో ఎమ్మెల్సీ మధుసూదనాచారిని గౌరవిస్తూనే పార్టీ ఆదేశాలను అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజ వర్గమే తన కుటుంబమని, ప్రజాసేవకే తాను అంకితమయ్యానని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు హోదాలో గండ్ర జ్యోతి నియోజక వర్గ పరిధిలోని కార్యకర్తల కష్టసుఖల్లో పాలు పంచుకుంటున్నారని వివరించారు. నియోజకవర్గం సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళు న్నామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అమలు తీరును కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి మూడోసారి అధికారం చేపట్టేలా కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ రూరల్ అధ్యక్షుడు పిన్ రెడ్డి రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, ఎంపీపీ మండల లావణ్య సాగర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కళ్లెపు రఘుపతిరావు, బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు నిర్మించిస్తాం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-మొగుళ్లపల్లి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ ఇండ్లు నిర్మించిస్తామని టీపీసీసీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద మండల అధ్యక్షుడు ఆకుతోట కుమార స్వామి అధ్యక్షతన ఇల్లు లేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఒక్కరోజు నిరసన కార్యక్రమంలో సత్యనారాయణరావు మాట్లాడారు. నేటికి గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లే ఉన్నాయని అన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం బీఆర్ఎస్ ఇస్తామంటున్న రూ.3 లక్షలు మేస్త్రీ కూళ్లకు కూడా చాలవన్నారు. ఈ ప్రభుత్వం ఎవ్వరికీ డబుల్ బెడ్ రూం ఇళ్ల ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకిచ్చిన హామీని సీఎం కేసీఆర్ తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇళ్ల నిర్మాణం కొరకు రూ.5లక్షలు ఇస్తానని చెప్పి, తీరా ఇప్పుడు కేవలం రూ.3లక్షలు మాత్రమే ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గంలో కేవలం మూడు వేల మందే అర్హులు ఉన్నారా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్క ఇల్లు లేని నిరుపేదలకు తక్షణమే ఇంటి నిర్మాణం కొరకు రూ.5లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల పక్షాన ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందన్నారు. పేదలందరికి ఇండ్ల నిర్మాణం చేపట్టకుంటే నిరసన ప్రదర్శనలు చేపడతామని హెచ్చరించారు. దేశానికి దశదిశ నిర్దేశించగల బలమైన నాయకుడు రాహుల్ గాంధీయేనన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వంగ మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుకూరి కరుణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండ రవి, మోకిరాల మధు వంశీ కృష్ణ, తక్కళ్లపల్లి రాజు, లింగయ్య, చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, మొగుళ్ళపల్లి గ్రామ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్, రఫీ, దేవేందర్ రెడ్డి, నీరటి మహేందర్, ప్రసాద్ . రాము, రఫీ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు : డీఆర్ఓ

నవతెలంగాణ-మంగపేట



ధరణిలో భూ సంబంధిత సమస్యల పరిష్కారనికే 2వ దఫా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డీఆర్ఓ కూతాటి రమాదేవి అన్నారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. బ్రాహ్మణపల్లి గ్రామ రైతులకు తమ భూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ లో అందుబాటులోని వివిధ మాడ్యుళ్ళ గురించి వివరించారు. భూ సమస్యలున్న రైతుల దస్త్రాలు పరిశీలించి ధరణిలో ఉన్న 33 రకాల మాడ్యుళ్ళ లో ఏయే మాడ్యుళ్ళలో ధరకాస్తు పెట్టుకోవాలో రైతులకు సూచించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి శివారు లోని సర్వే నెంబర్ 44 లో అనేక మంది రైతులు గత 40,50 సంవత్సరాల నుండి భూమిని సాగు చేసుకుంటున్నందున పట్టాదారు పాస్ బుక్ లు ఇచ్చి న్యాయం చేయాలని రైతులు కోరారు. స్పందించిన రమాదేవి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వై శ్రీనివాసులు, గిర్దావర్ కుమారస్వామి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కిష్టారావుపేటలో పోలీసుల కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని కిష్టారావుపేట గ్రామంలో శుక్రవారం ఎస్ఐ రాజకుమార్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టులు గ్రామాల్లో సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై మాట్లాడారు. మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలో గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించొద్దన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువకులకు ప్రభుత్వం జారీ చేసిన గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకోసం అవసరమైన ప్రిపరేషన్ గురించి అవగాహన కల్పించారు. అన్ని కూడళ్లలో గ్రామ శివారులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంకుషాపూర్‌లో రెవెన్యూ అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని అంకుషాపురం గ్రామంలో సర్పంచ్ గాలి చంద్రమౌళి అధ్యక్షతన శుక్రవారం రైతులకు రెవెన్యూ అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ దివాకరన్ హాజరై మాట్లాడారు. గ్రామంలో పెండింగ్ భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేసినట్టు తెలి పారు. ధరణి ద్వారా భూ సమస్యలు 95 శాతం పరిష్కరించారన్నారు. పరిష్కారం కానీ భూ సమస్యలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక సమ ర్పించనున్నట్లు తెలిపారు. గామంలో115 మంది రైతులు భూ సమస్యలతో సతమతమవుతున్నారని, మోకామీద ఉన్నప్పటికీ రికార్డులో వేరుగా ఉందని అలాంటి సమస్యలను పరిష్కరించేందుకు సదస్సు నిర్వహించామన్నారు. కొంత మంది రైతులకు భూసమస్య పరిష్కారం కాకపోవడంతో రైతుబంధు,రైతు భీమా వంటి సంక్షేమ పథకాలు అందటం లేదన్నారు. అవగాహన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహశీల్దార్ సుమన్, ఎంపిపి యార సుజాతసంజీవరెడ్డి,జెడ్పిటిసి జోరుక సదయ్య, అర్ఐ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబమే రాష్ట్రానికి దరిద్ర్యం : ఎంపీ బాబురావు

నవతెలంగాణ-మంగపేట

ఎన్నో ఆశయాలతో ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణకు కేసీఆర్ కుటుంబమే దరిద్ర్యమని బీజేపీ అదిలాబాద్ ఎంపీ, ములుగు నియోజకవర్గం పాలక్ సోయం బాబూరావు అన్నారు. శుక్రవారం మండల పర్యటనకు వచ్చిన ఆయన బీఎంఎస్ రాష్ట్ర నాయకుడు పాకనాటి వెంకట్ రెడ్డి అధ్యక్షతన మండలంలోని కమలాపురం బీఎంఎస్ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇక్కడి ప్రజలనాడి దొరికిచ్చుకున్న కెసీఆర్ ప్రజల మనోభావాలను ఉద్విగ్న పరిస్థితులను ఆసరా చేసుకుని రాష్ట్రాన్ని దోచుకుంటున్నాడని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ యువతకు ఉపాది, కోటి యకరాలకు సాగు నీరు. ఇంటింటికీ తాగునీరు, రైతులకు రుణమాఫీ, పోడుభూములకు పట్టాలు, కాంట్రుక్టు ఉద్యోగులకు రెగ్యులరైజేషన్, దళితులకు మూడుకరాల భూమి, మహిళా సంఘాలకు 10 లక్షల ఉచిత రుణాలు అంటూ మోసపూరిత హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజానీకాన్ని వంచనకు గురిచేశాడని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. కేసీఆర్ నేర చరిత్రను చూసిన బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రానున్నదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలోని రెండు మూడు నియోజకవర్గాలు తప్ప అన్ని నియోజకవర్గాల్లో అబివృద్ధి జాడే లేదన్నారు. కేంద్రం నుండి వచ్చే కోట్లాది రూపాయల నిధులను కేసీఆర్ పక్కదోవ పట్టిసూ అతని అనునాయులకు పంచిపెడుతూ కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గంలో బీజేపీ జండా ఎగురవేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కమలాపురం, రాజుపేట గ్రామాల నుండి చేరిన సుమారు 50 మంది పలు పార్టీలకు చెందిన కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతల పూడి భాస్కర రెడ్డి, పార్టీ ములుగు జిల్లా ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర రెడ్డి, సిరికొండ బలరాం, నియోజక వర్గ నాయకులు తాటి కష్ణయ్య భూక్యా రాజునాయక్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు పాముల పాషా, రామిడి సురేష్, గద్దల రఘు, తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

ఎంపీపీ సమ్మయ్య

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామంలోని గొంతమ్మ జాతరకు నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య శుక్రవారం ఎటునగారం ఐటీడీఏ పిఓ అంకిత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ప్రాచీన చారిత్రాత్మక ప్రాశస్త్యం కలిగిన ప్రతాపగిరి గొంతమ్మ గుట్టలో ఈ నెల 20న జరిగే ఆదివాసీ లక్ష్మీదేవర జాతరకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. నాలుగు రాష్ట్రాల నుండి తరలి వచ్చే భక్తులకు తాగునీరు ,విద్యుత్తు, బారీకేడ్స్, భోజన సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు. ఇందుకు ఐటీడీఏ పీఓ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, వినయ్ రాజబాబు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన మరో లారీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసిపి నుంచి భూపాలపల్లి జిల్లాలోని కాకతీయ పవర్ ప్లాంట్ చెల్పూర్ కు నిత్యం బొగ్గు తరలిస్తున్న లారీలు, టిప్పర్లు అడ్డుఅదుపు లేకుండా పరిమితికి మించి ఓవర్ లోడ్ బొగ్గును తరలిస్తున్నాయి. అంతే కాకుండా అధిక వేగంతో వెళ్లడం ద్వారా తరుచూ ప్రమాదాలు జరుగుతున్న పరిస్తితి. శుక్రవారం మండలంలోని కొయ్యూర్ గ్రామపంచాయతీ పరిధి నాగులమ్మ-తాడిచెర్ల మూలమలుపు వద్ద ఆగి ఉన్న లారీని వెనకాల నుంచి మరో లారీ ఢీకొట్టింది. కాగా ఎటువంటి ప్రాననష్టం జరగలేదు.

హేమాచలంలో ప్రముఖుల సందడి

నవతెలంగాణ-మంగపేట

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనసింహస్వామి ఆలయంలో శుక్రవారం పలువురు ప్రముఖులు సందడి చేశారు. ఆదిలాబాద్ ఎంపి సోయం బాబురావు, ములుగు జిల్లా పంచాయతీ అధికారి కొండా వెంకయ్య, జిల్లా సహకార సంఘం అధికారి సర్దార్ సింగ్, జిల్లా పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, సొసైటీ చైర్మన్ తోట రమేష్ లు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ నూతులకంటి ముకుందం, ఎంపిడీఓ కె.శ్రీదర్, ఎంపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాష్ కిట్ అందజేత

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని కామారం(పిటి) అంగన్వాడీ సెంటర్-1లో కేర్ ఇండియా ఆధ్వర్యంలో సర్పంచ్ రేగ కళ్యాణి ఆధ్వర్యంలో సిడిపిఓ మల్లేశ్వరి అధ్యక్షతన వాష్ కిట్లును అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేగ కళ్యాణి, సిడిపిఓ మల్లీశ్వరి మాట్లాడుతూ వాష్ కిట్లు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుండే వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. శుభ్రత వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో ఎదిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ ఇండియా ప్రతినిధులు, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శేషగిరి, పంచాయతీ కార్యదర్శి, తల్లులు, పిల్లలు, గర్భిణీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పనుల పట్ల అశ్రద్ధ తగదు : ఎంపీడీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామాల్లో పారిశుధ్యం పనులపై పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అశ్రద్ధ చేయవద్దని, ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలని ఎంపీడీఓ నరసింహమూర్తి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని వల్లెంకుంట గ్రామంలో పల్లెప్రగతి పనులు, పారిశుధ్యం, పల్లె ప్రకతి వనాన్ని ఆకస్మికంగా పరిశీలించి పంచాయతీ రికార్డులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేశ్, ఉపాధిహామీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



మల్హార్ తహసీల్దార్‌గా శ్రీనివాస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల తహశీల్దార్‌గా శ్రీనివాస్‌ను నియమించినట్లు శుక్రవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జీవాకర్ రెడ్డి కాటారం మండలానికి బదిలీ కాగా, మహాదేవ పూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ మండలానికి బదిలీ అయ్యారు. ఇటీవల కాటారం సబ్ డివిజన్ మల్హర్, మహాదేవ పూర్,కాటారం, మహముత్తారం, పలిమెల మండలాల్లో తహసీల్దార్లు బదిలీ కాగా కొద్దీ రోజుల్లోనే మళ్ళీ బదిలీలు చేపట్టడం విశేషం.

నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

నవతెలంగాణ-చిట్యాల

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని జడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన తోట నరేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.18 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్, పంచాయతీ కార్యదర్శి రాజేష్ పేరుమండ్ల రవీందర్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ గోదాంకు భూమి పూజ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్‌లో పీసీఎస్ గోదాంకు శుక్రవారం సర్పంచ్ పుల్లూరి గౌరమ్మ అధ్యక్షతన పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రుణాలకు, రైతులకు అవసరమైన ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరచుకునేందుకు, రైతులకు అన్ని విధాల తోడ్పాటు అందించేందుకు గోదాం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సుమారు రూ.24 లక్షలతో గోదాం నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ దిలావర్ ఖాన్, సీఈవో స్వాతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, డైరెక్టర్లు యానాల సిద్దిరెడ్డి, రంగరబోయిన జగన్, పాలకుర్తి రజిత రవీందర్, మాజీ సర్పంచులు నరసయ్య, హుస్సేన్, కొమరయ్య రైతులు మద్దూరి రాములు, మేడిశెట్టి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం గండికామారం గ్రామానికి చెందిన నేరెళ్ల మల్లేష్‌కు మంజూరైన రూ.2,50,000 విలువైన ఎల్ఓసి మంజూరు పత్రాన్ని శుక్రవారం మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి,పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సహకారంతో లబ్ధిదారునికి అందజేశారు.



10/10 జీపీఏ సాధించాలి : శివరాజన్

నవతెలంగాణ-గోవిందరావుపేట

పదో తరగతి విద్యార్థులు 10/10 జీపీఏ సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పరిశీలన బృందం ప్యానెల్ హెడ్ శివరాజన్ అన్నారు. ఏటూర్‌నాగారం ఐటీడీఏ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలు, వసతి గృహాల పరిశీలనలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల కర్లపల్లి ని పరిశీలించారు. ఉపాధ్యాయుల బోధన ఉపకారణాల తీరును పరిశీలించి లోటుపాటులను గుర్తించి పలు సూచనలు చేశారు. స్టోర్ రూమ్, లైబ్రరీ, ల్యాబ్, కిచెన్ రూమ్, డార్మే టరీ రూమ్, క్లాస్ రూమ్స్, డైనింగ్ హాల్, తదితరవి పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కల్తి. శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల వాతావరణం, ఉపాధ్యాయుల పని తీరుపట్ల హర్షం వ్యక్తం చేశారు. క్రీడలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించిన క్రీడాకారులను, ఇందుకు కృషి చేసిన ఐటీడీఏ పీడీకి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ మండల తాసిల్దార్‌గా శంకర్

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం నూతన తాసిల్దార్‌గా శంకర్‌ను జిల్లా కలెక్టర్ నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పని చేస్తునన్న శ్రీనివాసును మల్హర్ మండలానికి తాసిల్దార్‌గా నియమించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోపనిచేస్తున్న డి శంకర్‌ను మహదేవపూర్ తాసిల్దార్ గా నియమించారు.



యాసంగి వరి పంటపై శ్రద్ధ వహించాలి

- సహకార వ్యవసాయ సంచాలకులు కే శ్రీపాల్

నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలో యాసంగి వరి పంట వేసుకునే రైతులు శ్రద్ధ వహించాలని ములుగు సహకార వ్యవసాయ సంచాలకులు కే శ్రీపాల్ అన్నారు. శుక్రవారం మండలాన్ని సందర్శించి నారు మడులను పరిశీలించారు. అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి రైతు విధిగా కేజీ విత్తనాలకు మూడు గ్రాముల కార్బన్డజిల్ కలిపి విత్తన శుద్ధి చేసుకుని నారుమడిలో కేజీ యూరియా 500 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ వాడాలని కోరారు. నాటుకు వారం ముందే కార్బోఫ్ హైడ్రోక్లోరిన్ నాలుగు కేజీల గుళికలు నారుమడిలో వెదజల్లాలని తెలిపారు. జింక్ లోపం గమనించి లీటర్ నీటిలో రెండు గ్రాముల జింక్ సర్ఫేట్ ద్రవాన్ని పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ఎం కళ్యాణి, విస్తరణ అధికారి డియానా, పీఏసీఎస్ చైర్మన్ ఎర్రవెల్లి గోపాలరావు పాల్గొన్నారు.

గుడుంబా పట్టివేత... ఒకరిపై కేసు

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు. మండలంలోని చల్లగరిగ గ్రామ శివారులో శుక్రవారం తమ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా మండలంలోని పాసిగడ్డ తండా గ్రామానికి చెందిన వ్యక్తి లావుడ్యా తిరుపతి కవర్లో 25 లీటర్ల గుడుంబాను తరలిస్తున్నట్లు గుర్తించి పోలీస్ సిబ్బంది పట్టుకొని విచారించారు. గుడుంబా లభ్యం ఆకగా స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత గుడుంబా అమ్మిన తయారుచేసినా చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు. కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది మధుసూదన్, సిద్దు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామిని శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు పూర్ణ కుంభంతో స్వాగతంపలికారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. వీరికి శాలువాతో సత్కరించి వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో దాతలునిర్మాణం చేసిన నిత్యాన్నదాన సత్రం, మల్లన్న సధన్ వసతిగృహాలు, కుళాయిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల13 వ తారీఖు నుండి జరిగే జాతర ఏర్పాట్లలో భక్తులకు అన్ని సౌకర్యాలు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, ఎంపీపీ మధుమతిరవీందర్‌రావు, ఈఓనాగేశ్వరరావు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు ఎల్లావుల లలితాయాదవ్,వైస్ ఎంపీపీ తంపుల మోహన్, నందనం సొసైటీ వైస్‌చైర్మన్ చందర్‌రావు,మండల కో-ఆప్షన్ గుంశావలి, మునిగాల సమ్మయ్య,మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్ రెడ్డి, ప్రధానకార్యదర్శి బుర్ర రాజశేఖర్, మండల ఎస్సి సెల్ ,ఎస్టీ సెల్,బీసీ సెల్ అధ్యక్షులు దుప్పెల్లి కొమురయ్య, పల్లంకొండ సురేష్,విజయ్ భాస్కర్,రైతు సంఘం అధ్యక్షులు రాఘవులు, మండల యూత్ అధ్యక్షులు మరుపట్ల నరేష్ ,సోషల్ మీడియా ఇంచార్జీ గూబ అరుణ్ కుమార్, సర్పంచ్ జన్ను కుమారస్వామి,ఎంపీటీసీ కల్పన మధుకర్, ఉప సర్పంచ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తే లక్ష్యం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



విద్యార్థుల బంగారు భవిష్యత్తు లక్ష్యంగా విద్య, వైజ్ఞానిక, క్రీడా రంగాల్లో ఉన్నతులుగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నట్లు కిషన్‌పుర బ్రాంచ్ ప్రిన్సిపాల్ బండారి రజిత తెలిపారు. ఆ పాఠశాల విద్యార్థిని సయ్యదాబుష్రాఫాతిమా ఈనెల 9 నుంచి 11 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి ఇన్స్పైర్‌కు ఎంపికైన సందర్భంగా ఆమె ను మాస్టర్‌జీ విద్యాసంస్థల చైర్మన్, కూడా చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి రజిత మాట్లాడారు. సయ్యదా బుసరా ఫాతిమా యొక్క లేజర్ సెక్యూరిటీ సిస్టం అను ప్రాజెక్టు రాష్ట్రస్థాయిఇన్స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్టు తెలిపారు. విద్యార్థులందరినీ అన్ని రంగాల్లో ఉన్నతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మాస్టర్ జి విద్యాసంస్థల యాజమాన్యం, అధ్యాపక సిబ్బంది పని చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని సయ్యదా బుసరా ఫాతిమా మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్పత్రపాల్ సింగ్, వైస్‌ప్రిన్సిపాల్ రాధిక, సైన్స్‌గైడ్ టీచర్లు హిమబిందులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-కాజీపేట



గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధిలోని రాంపేటలో స్మశానవాటిక నూతన సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం స్థానిక కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజయ్య, డిఈ సంతోష్ బాబు, ఏఈ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ఇన్స్పెక్టర్ కోటి, దాడబోయిన శ్రీనివాస్, పార్టీ నాయకులు దాడబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మైనార్టీ గురుకుల పాఠశాల అధ్యాపక బృందం శుక్రవారం పాఠశాల అడ్మిషన్లకై నియోజకవర్గంలో తిరుగుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరు రమేష్‌ను పర్వతగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పలుసమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే పాఠశాల విద్యార్థుల అడ్మిషన్లకై కరపత్రాలనుఎమ్మెల్యే రమేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సింగులాల్, మాజీ జెడ్పిటిసి మేడిశెట్టి రాములు, జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్, నాయకులు దుర్గారావు, రంగయ్యలు పాల్గొన్నారు.

నిరాడంబరతను చాటుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రానికి చెందిన మహిళా రైతు కూలీలు నాట్లు వేసి మధ్యాహ్న భోజనం చేస్తుండగా పలు కార్యక్రమాలలో పాల్గొని అటుగా వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ వారి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. పొలం పనులు ఏవిధంగా సాగుతున్నాయి, రైతు బందు డబ్బులు వచ్చాయా, పెన్షన్ ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉన్న మహిళా రైతు తన కొడుకుగా భావించి తను తినే అన్నాన్ని ఎమ్మెల్యేకు ప్రేమగా తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక సామాన్య వ్యక్తిలా, కన్న కొడుకులా తమ వద్దకు వచ్చి ఆప్యాయంగా పలకరించడంతో మహిళా రైతు కూలీలు ఆనందం వ్యక్తం చేశారు.

క్వెస్టు గణిత ఒలింపియాడ్లో రామన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హైదరాబాద్ క్వెస్ట్ ఒలింపియాడ్ సంస్థ నిర్వహించిన వారు డిసెంబర్‌గణితంలో జాతీయ స్థాయిలో ప్రతిభపాటవ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ఫలితాలను గురు వారం విడుదల చేసిన ఈ ఫలితాలలో రామన్ విద్యార్థులు 2000లోపు 100 ర్యాంకులు సాధించగా అందులో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబ రిచి 20 లోపు ర్యాంకులను నలుగురు విద్యార్థులు సాధించారు. 7వ తరగతి నుం డి యస్.శ్రీసాయి మల్లిక్ 2వ ర్యాంకును, 8వ తరగతి నుండి సి.హెచ్. మోహిత్ రెడ్డి 14వర్యాంకును, 10వ తరగతి నుండి బి. సుష్మారెడ్డి 5వ ర్యాంకు, కె. ప్రణీత 17వ ర్యాంకులను జాతీయస్థాయిలో సాధించారన్నారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను, పాఠశాల కరెస్పాండెంటు రాజేష్ కుమార్ రామినేని, డైరెక్టర్ పురుషోత్తం తీర్థాల, మడికొండ ప్రిన్సిపల్ శ్రీమతి స్ర వంతి, హన్మకొండ ప్రిన్సిపల్ నళినీశ్రీ, గణిత అధ్యాపకబృందం జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థుల కు పుష్పగుచ్చాలను ఇచ్చి అభినందించారు.



శివాలయం పునః ప్రతిష్ఠాపనను విజయవంతం చేయాలి

రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి





నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం లో ఈ నెల 26, 27, 28 తేదీల్లో మూడు రోజులపాటు జరిగే పర్వతాలశివాలయం పున ప్రతిష్టాపన కార్యక్రమం, జాతరకు భక్తులు అధిక సంఖ్యలో సందర్శించి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడారు. కాకతీయుల కాలంలో నిర్మించి, 700 ఏళ్ల చారిత్రాత్మక ప్రాశస్త్యం కలిగిన పర్వతగిరి శివాలయ పునః ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఈనెల 26,27,28 తేదీల్లో మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాదాపురూ.15 కోట్ల వ్యయంతో ఆలయ పునః ప్రతిష్టాపన చేస్తున్నామని, దీనికి చుట్టుపక్కల ఉన్న గ్రామస్తులంతా పెద్దఎత్తున తరలివచ్చి ఇంటినుంచి తెచ్చిన జలంతో శివుడికి అభిషేకం చేయాలని కోరారు. అనంతరం పర్వతాల శివాలయానికి నూతనంగా ఏర్పాటు చేసినదాదాపు 700 మెట్లను ఎక్కి పరిసర ప్రాంతాలను భక్తుల వసతులను మంత్రి స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం ఎలక్ట్రిసిటీ లైన్స్‌కు శంకుస్థాపన చేశారు. శివాలయానికి మూడు రోజుల్లో, వేలు, లక్షల్లో భక్తులు వస్తారని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే పర్వతగిరి రిజర్వాయర్‌ను లోయర్‌మానేర్ డ్యాం నీటితో జాతర నాటికి నింపాలని దేవాదుల చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి ని మంత్రి ఆదేశించారు. రిజర్వాయర్లో భక్తుల ఆహ్లాదం కోసం బోటింగ్ ఏర్పాటు చేయాలని టూరిజం శాఖ అధికారులను కోరారు. మూడు రోజుల పాటు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలనీ వైద్యాధికారులకు సూచించారు. పర్వతాల శివాలయం జాతరకు వచ్చే భక్తులకు పర్వతగిరి నుంచి గుట్ట వరకు తగినని బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గుట్ట మీదికి వెళ్లడానికి వృద్ధులకు వాహన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. జాతరలో భక్తి భావం పెంపొందించే విధంగా శివుడి మీద పర్వతాల శివాలయం కోసం ప్రత్యేకంగా పాటలు రాయించి నేడు విడుదల చేశా రు. జాతర సందర్భంగా సింగర్స్ సునీత, మంగ్లీ, మధుప్రియలను రప్పించే ప్రయత్నం చేయాలని కమిటీ నిర్వాహకులకు సూచించారు.

భక్తుల రద్దీ నియంత్రణకు, పార్కింగ్ వసతులకు పోలీసులు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలనిచెప్పారు. ఇప్పటికే ముద్రించిన శివాలయ జాతర కరపత్రాలను చుట్టుపక్కల ఉన్న గ్రామాలన్నింటికీ వెళ్లి ఇంటింటికి ఆహ్వానించాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులు తమ ఇంటి నుంచి గోదావరి జలాలు తీసుకొచ్చి శివునికి అభిషేకించాలని ప్రత్యేకంగా కోరారు.ఈ సమావేశంలో దేవాదాయ , పంచాయతీ రాజ్, గ్రామీణ అభివద్ధి, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, మిషన్ భగీరథ, పోలీస్, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, టూరిజం, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

ప్రజలు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి ఆర్టీసీని బలోపేతం చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండకు కేటాయించబడిన నూతన సూపర్ లగ్జరీ బస్సును హనుమకొండ బస్ స్టాండ్ లో వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీలత ఆధ్వర్యంలో బస్సుకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. అనంతరం కొందరు ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బందితో కలిసి ప్రయాణించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అన్ని డిపోలు నష్టాల్లో నడిచాయని కానీ రాష్ట్రం సాధించాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అత్యంత ప్రామాణికంగా రవాణా వ్యవస్థను నడుపుతూ ప్రజలను సురక్షితంగా గమ్యానికి చేరవేస్తూ నష్టాల నుండి ఇప్పుడిప్పుడే బయట పడేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు ప్రభుత్వ రంగ సంస్థలను ఆగ్రాసు పాడుతుంటే సీఎం కేసీఆర్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నష్టాల్లో ఉన్న సంస్థలను కాపాడడం జరుగుతుందన్నారు.

తెలంగాణ ప్రజలు కూడా ఆర్‌టిసిని ప్రజలు గొప్పగా ఆదరిస్తున్నారని ఇంటి సంస్థగా భావించి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఆర్టీసీని అద్భుతంగా ప్రక్షాళన చేసి వినూత్న రీతిలో కార్యక్రమాలు రూపొందించి, ఎలక్ట్రానిక్ బస్సులను కూడా కొనుగోలు చేయడమే కాకుండా సాంకేతికతను అందిపుచ్చుకుని స్లీపర్ బస్సులను కూడా రూపొందించారని ఆయన అన్నారు.

బయో మెడికల్‌ప్లాంట్ అభిప్రాయ సేకరణను అడ్డుకున్న గ్రామస్తులు



నవతెలంగాణ-వేలేరు

మండలం లోని పీచర గ్రామ శివారు సర్వే నం 537/ఎ1/2లో గల భూమిలో బయోమెడికల్ వేస్ట్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఎన్విరాల్మెంట్ ఇంపాక్టు అసెస్మెంట్ అథారిటీ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాటు చేసిన సమావేశాన్ని గ్రామస్తులు, యువకులు, రైతులు అడ్డుకున్నారు. బయో మెడికల్ వేస్ట్ ప్లాంట్ ద్వారా చూట్టూ పక్కల ఉన్న గ్రామాల ప్రజలు అనారోగ్యాలబారినపడి ప్రాణాలు కోల్పోతామని ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బయో మెడికల్ వేస్ట్ ద్వారా మానవాళి మనుగడపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో బయో మెడికల్ వేస్ట్ వ్యర్థాలను వేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాలు పాడవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, బయోమెడికల్‌ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఇక్కడికి వచ్చి తమ నిరసన తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మ్యాక రవీందర్, ఉపసర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ జల్తారి సంపత్, మండల పార్టీ అధ్యక్షుడు మరిజె నర్సింగరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాంగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరయ్య, బైరబోయినగట్టయ్య, మారబోయిన రాజు, ప్రమోద్ రెడ్డి, వ్యకాస మండల కార్యదర్శి వేల్పుల రవి, కార్యకర్తలు, యువకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థినీలు ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించాలి

నవతెలంగాణ-హనుమకొండ

సమాజంలో అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని భరోసా సెంటర్ కౌన్సిలర్లు రజిత పవిత్ర పిలుపునిచ్చారు. హనుమకొండలోని న్యూ శాయంపేట (హవేలీ)ప్రభుత్వ ఉన్నత పాఠశాల శాయంపేట భరోసా సెంటర్ పోలీస్ శాఖ కౌన్సిలర్స్ రజిత, పవిత్ర పాల్గొని విద్యార్థినిలు సమాజంలో జరుగుతున్న ఆక్రమాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ వాడకం తగ్గించాలన్నారు. ఇతర విద్యార్థుల నుండి ఏవైనా ర్యాగింగ్, అసభ్యకరమైన మెసేజ్ లు వచ్చినా గాని వెంటనే అట్టి విషయం పట్ల ముందుగానే జాగ్రత్తపడి పాఠశాలలోనే ఉపాధ్యాయులకు గాని తల్లిదండ్రుల గాని వెంటనే తెలియజేయాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖ ద్వారా భరోసా కేంద్రం సేవలు నిర్వహిస్తుందని ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ఫిర్యాదు చేయవచ్చన్నారు.



భరోసా కేంద్రంలోని కౌన్సిలర్లు ఈ విషయం పట్ల అవగాహన కల్పించి సమాజంలోని నేరాలు జరగకుండా కాపా డుతారన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎంస్వామి, కో-ఆర్డి నేటర్ ఏ.సౌందర్య, ఉపాధ్యాయురాలు ఐ.దేవమణి, ఎస్ సరళ,ఏ.పుష్పలత, టి.బాపు, సిహెచ్. రవీందర్‌రాజు, పి.చంద్రమోహన్, ఎస్.సురేందర్, డి కిరణ్ కుమార్, ఏ ఉపేందర్, భరోసా కేంద్రం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ-వరంగల్

స్కీం వర్కర్లకు నెలకి రూ.26 వేల కనీస వేతనం అమలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని వరంగల్ మండల తహసిల్దార్ సత్యపాల్ రెడ్డికి వరంగల్ సిఐటియూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8ఏళ్ళ కావస్తున్నా స్కిం వర్కర్లకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వారికి పని భద్రత కరువైపోయిందన్నారు. వర్కర్లు కేంద్ర రాష్ట్ర ప్రవేశపెట్టిన స్కీములతో పనిచేస్తున్న వర్కర్లకు పనిభారాలతో ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి ఉన్నదని మోయలేని పనిభారంతో సమర్ధవంతంగా అత్యవసరంగా సేవలందిస్తున్న స్కీంవర్కర్లపై ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. కార్మికుల పై ప్రైవేటీకరణ ఆపాలని వారికి తగినగుర్తింపునిచ్చి నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాలోత్‌సాగర్, కోశాధికారి సింగారపు బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి మెహబు పాషా, జిల్లా సభ్యులు గున్నాల ప్రభాకర్, నాగపూరి వెంకటేశ్వర్లు, ఎం.ఉపేందర్, చందు, అనీల్, బాబా తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ యూత్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ముదిరాజ్ మహాసభ యువజన విభాగం వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వరంగల్ నగరానికి చెందిన పోలు అమర్ చంద్, ఏనుగల్లుకు చెందిన రాకేష్ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఇరువురికి నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా బండా ప్రకాష్ మాట్లాడుతూ ముదిరాజ్ లకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన కమిటీ సభ్యులు ముదిరాజుల ఐక్యతకు,సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.



సాంబయ్య సేవలు మరువలేనివి

హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

బిజెపి పార్టీ అభివృద్ధికి మాచర్ల సాంబయ్య చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. శుక్రవారం వరంగల్ నగరానికి వచ్చిన ఎమ్మెల్యే రాజేందర్ 40వ డివిజన్ లోని మాచర్ల సాంబయ్య నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, సీనియర్ నాయకులు కన్నెబోయిన రాజయ్యయాదవ్, వంగాల సమ్మిరెడ్డి, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, శ్రీనివాస్‌గుప్తా, రంజిత్, రఘునారెడ్డి, వెంకటేష్, చిన్నారావు, దీన్ దయాల్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ ప్రణాళికలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలి

జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్

నవతెలంగాణ-శాయంపేట



గ్రామపంచాయతీ డెవలప్మెంట్ కోసం గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామ ప్రణాళికలను ఆన్లైన్లో పొందుపరచాలని డీపీఓ జగదీశ్వర్ పంచాయతీకార్యదర్శులకు సూచించారు. మండలకేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం డివిజనల్ స్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం శుక్రవారం డిఎల్పిఓ కల్పన అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా డిపిఓ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాయంపేట, ఆత్మకూర్, దామెర, పరకాల, నడికూడ పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ఎలా చేయాలి, ఆన్లైన్లో ఎలా పొందుపరచాలి, 15 ఫైనాన్స్ ప్రణాళిక ఎలా తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, ఎంపీ ఓ రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : దాస్యం

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా



ప్రతిభ ఉండిచదువుకోలేక పోతున్న విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు న్యూ లయోలాఉన్నతపాఠశాల యాజమాన్యం కల్పిస్తున్న అ వకాశాన్ని సద్వినియోగం చే సుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యంవినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం నగరంలోని కుమార్‌పల్లి న్యూలయోలా హైస్కూల్‌లో ఉపకారవేతనాల గోడపత్రికలను పాఠశాల కరస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతికుమార్, సుప్ర జలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ తాడిశెట్టి సూర్యకళ జ్ఞాపకార్థం స్కాలర్షిప్ టాలెంట్ టెస్ట్-2023 మార్చి 4న ఉదయం 10 గంటలకు న్యూ లయోలా హై స్కూల్ ఆవరణలో నిర్వహించనున్న ఉపకార వేతన ప్రతిభా పరీక్షలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు హాజరుకావాల ని 95-100శాతం వచ్చిన వారికి ఉచితవిద్య మిగిలినవారికి ఫీజులో మినహాయింపునిస్తామన్నారు. ఈ సందర్భంగా న్యూలయోలా హై స్కూల్ యాజమాన్యానికి దాస్యం వినయ్‌భాస్కర్ శుభాకాంక్షలు తెలిపి ఈ టాలెంట్ టెస్ట్‌ని పేద, మధ్య తరగతి విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటపాటలతో మానసిక ఉల్లాసం

నవతెలంగాణ-వర్ధన్నపేట



నిరంతరం కుటుంబ సంరక్షణ కోసం విశ్రాంతి లేకుండా శ్రమించే మహి ళలకు సంక్రాంతి సంబరాల్లో నిర్వహించే ఆటపాటల్లో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం లభిస్తుందని వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతిలు అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి, చెన్నారం, ఇల్లంద గ్రామాల్లో ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి పాల్గొని వివిధ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల్లో మానసిక ఉల్లాసంతో పాటుగా ధైర్య సాహసాలను నింపేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలలో మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. వివిధక్రీడల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా, ఆత్మ చైర్మన్ గోపాలరావు, ఆయా గ్రామాల సర్పంచులు ఆరెల్లి స్రవంతి, పొనుగోటి భాస్కరరావు, సుంకరి సాంబయ్య, ఉప సర్పంచ్ మడ్డి రాజకుమార్, ఎంపీటీసీలు శ్రీనివాస్ జ్యోతి, సిసి గోలి కొమురయ్య, ఇల్లంద దేవాలయం చైర్మన్ వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, మండల సమైక్య ప్రతినిధులు అరుణ,శ్రావణి, ప్రజా ప్రతినిధులు, వార్డుమెంబర్లు, పీఈటీలు హెచ్‌ఎంలు వివో ఏలు మహిళా సంఘాల స్వయం సహాయక బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రం వేలేరు పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై కె.నవీన్‌కుమార్,రిపోర్టర్ శ్రీనివాస్‌తో కలిసి 'నవతెలంగాణ' క్యాలెండర్- 2023ను ఆవిష్కరించారు. ప్రజాశక్తి దినపత్రికగా ఏర్పడి దినదినాభివృద్ధి చెంది నవతెలంగాణాగా రూపాంతరం చెందిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా, ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరేలా నవ తెలంగాణ వారధిగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా 'నవతెలంగాణ' రిపోర్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జోడుముంతల రవీందర్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

నవతెలంగాణ-ఖిలావరంగల్

ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శివనగర్ లో ప్రధానోపాధ్యాయులు కె.శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వరంగల్ అగ్నిమాపక కేంద్ర అధికారి శ్రీనివాస రావు, సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణ-జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల అగ్నిమాపక పరికరాల పనితీరును ప్రదర్శించారు. పెట్రోలు, వంటగ్యాస్ సిలిండర్ లీక్ అయినపుడు మంటలు వ్యాపిస్తుంటే దానిని ఆర్పివేసే విధానాన్ని విద్యార్థులతో చేయించారు. విద్యార్థులు అడిగిన సం దేహాలకు ఫైర్ ఆఫీసర్, సిబ్బంది సమాధానాలు ఇచ్చారు. అగ్నిమాపక అధికారికి, సిబ్బందికి పాఠశాల తరపున అంజయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర ఉపేందర్, రవీందర్, శ్రీనివాస్, లావణ్య, భిక్షపతి, అంజయ్య కవిత, చంద్రకళ, మోహన్, కృష్ణారావు, ధనలక్ష్మి, శ్యామ, సందీప్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సిద్ధేశ్వర్, రమేష్, కళావతి, ఖలీల్, విద్యార్థులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ రఘు

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం డిఎస్పి రఘు వార్షిక తనిఖీ నిర్వహించారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ తొర్రూర్ సిఐ సత్యనారాయణతో కలిసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను ఉండే ప్రజల సమస్యలను ఏ విధంగా ఉన్నాయని ఎస్సై జితేందర్ ను అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలు అడిగి తెలుసుకొని సంబంధిత విషయాలపై అవగాహన కల్పించారు. స్టేషన్లో ఎన్ని కేసులు ఉన్నాయి..? ఏ కేసులు ఉన్నాయి..? విషయాలపై క్షుప్తంగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులను గదులను పరిశీలించి నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై పత్తిపాక జితేందర్, ఏఎస్ఐ కందునూరి వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ యాకయ్య, హెడ్ కానిస్టేబుల్ రాజారావు, కానిస్టేబులు వేణు, వెంకన్న, రమ, యాకస్వామి, సోమలింగం, యాకన్న, అశోక్, సత్యనారాయణతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

ఉచిత నేత్ర చికిత్స శిబిరం

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం తొర్రూర్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8 ఆదివారం ఉదయం స్థానిక హై స్కూల్ ఆవరణలో ఉచిత నేత్ర పరీక్షా శిబిరమును నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు ఇట్టే సోమరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్, కోశాధికారి చేన్నోజు విజయకుమార్‌లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు .ఈ నేత్ర చికిత్స శిబిరం ఈహెచ్ఎస్ పథకాని కిలోబడి నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన వారికి నేత్ర శస్త్ర చికిత్సలను ఎలాంటి ఇబ్బందులకు లోను కాకుండా హనుమకొండలోని శరత్ ఐ నేత్ర చికిత్సలయంలో ఆపరేషన్లు చేయించుతామన్నారు. ఆపరేషన్లు చేయించుకున్న వారిని తిరిగి తమ ఇంటి వద్దకు చేర్చడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాగుదారులు ఆధారాలు జీపీలో అప్పజెప్పాలి

తాహసీల్దార్ యోగేశ్వరరావు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మేచరాజు పల్లి గ్రామానికి చెందిన 520సర్వేనెంబర్లు భూమి సాగు చేసుకుంటున్న అటువంటి భూమి సాగుదారులు తమ ఆధారాలను గ్రామ పంచాయతీలో చూపించాలని తాసిల్దార్ యోగేశ్వర రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేచరాజుపల్లి గ్రామంలో 520 సర్వే నెంబర్లు భూమి సాగు చేసుకుంటున్నటువంటి ఆ గ్రామ రైతులు పట్టాలు కానీ అర్హులైన రైతులు ఎవరన్నా ఉంటే పట్టా కావాల్సిన రైతులు తమ తమ ఆధారాలను తమకు ఉన్నటువంటి కాగితాలు ఆ గ్రామపంచాయతీలో తీసుకువచ్చి ఇస్తే ఆ రైతును పిలిచి సాగు చేసుకుంటున్నటువంటి భూమి వద్దకు వెళ్లి పట్టాకు హరివిడుగా ఉంటే వారిని పరిశీలిస్తామని, సంబంధిత నివేదిక పై అధికారులకు పంపిస్తామని అన్నారు. కావున ఆ గ్రామస్తులు 52వ సర్వే నెంబర్లు పట్టా కానీ రైతులు ఎవరైనా ఉంటే గ్రామపంచాయతీలో మా రెవిన్యూ సిబ్బంది ఉంటుందని వారికి అప్పజెప్పాలని తెలిపారు.

సర్వసభ్య సమావేశంలో అధికారుల నిలదీత

ఎక్సైజ్ అధికారుల పని తీరుపై ఎంపీపీ మండి పాటు

ఉపాధ్యాయులు, వైద్యుల సమయ పాలనపై సభలో చర్చ



నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని పలు గ్రామాలలో నాటు సారా విచ్చలవిడిగా అమ్ముతున్న ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ ఎక్సైజ్ అధికారుల తీరుపై మండిపడ్డారు. స్థానిక ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి శివాజీ మాట్లాడుతూ మండలంలోని పినిరెడ్డిగూడెం, ఇతర ప్రాంతాలలో నాటు సారా తయారీ చేసి అమ్ముతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకుండా చుట్టపు చూపుగా వచ్చి ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాటు సారా నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముల్కనూరు పిహెచ్‌సిలో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, ఇటీవల ఓ వ్యక్తి పాముకాటుకు గురికాగా అందుబాటులో వైద్యులు లేకపోవడంతో గత్యంతరం లేక పట్టణ ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలు కాపాడుకున్నారని ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్, గర్భిణి స్త్రీలలకు సేవలు అందించడంలో పిహెచ్‌సి సిబ్బంది నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ఎంపిటీసి శీలం శెట్టి రమేష్ సభలో అధికారులను నిలదిశారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండ రాకపోకలు సాగించడం వలన ప్రభుత్వ విద్య నీరు గారి పోతుందని వెంకట్ లాల్ ఎఇవో పూల్ చంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. విద్యుత్ కోతల వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత ఎఈ మహేందర్ బాబును సభ్యులు నిలదీశారు. ఇటివల ప్రభుత్వం నిర్వహించిన పోడు భూముల సర్వే పట్ల అధికారులు వ్యవహరించిన తీరు పట్ల శేరిపురం ఎంపిటీసి భట్టు నాగరాజు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీతంపేటలో నిరుపయోగంగా ఉన్న గోపాల మిత్ర కేంద్రాన్ని తిరిగి వినియోగంలోకి తేవాలని ఎంపిటీసి గుండె బోయిన నాగమణి అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. కుటుంబంలో అర్హులైన వారందరికీ ఆసరా ఫింఛనులు అందించేలా ప్రభుత్వం కృషి చేయాలని జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీ కోరారు. ఈ సమావేశంలో తహశీల్దారు ఈ.రాము, ఎంపిడివో రవీందర్, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు అజ్మీర బన్సీలాల్, భూక్య మోతీలాల్, శ్రీను, డి.రాజకుమారి, పి.సుజాత, కో-అప్షన్ సభ్యులు ఖదీర్, అధికారులు కిషోర్ కుమార్, వంశీ, వసుంధర, నౌషిన్, సజన్ స్వరూప్, పి.జ్యోతి, సత్యనారాయణ, ఎల్లమ్మ రజిని పాల్గొన్నారు.

మనఊరు-మనబడి పనుల పరిశీలన

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంతో పాటు ఉగ్గంపల్లి గ్రామాల్లో ఈఈ సురేష్ శుక్రవారం మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో ఏ విధమైన విద్య అందుతుందో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మనఊరు-మనబడి కార్యక్రమాన్ని అమలు చేస్తూ ప్రతి పాఠశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణం, కాంపౌండ్ వాల్ తదితర నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు.అనంతరం ఉగ్గంపల్లి గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఈ విద్యాసాగర్, ఏఈ శ్రీనివాస్, నాయకులు రాంసింగ్, మల్లేష్ తదితరులున్నారు.



ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్





రెండు పడకల ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని మాటేడు గ్రామంలో నిర్మిస్తున్న 50 రెండు పడకల గదుల పనులను కలెక్టర్ పరిశీలించారు. 25 ఇండ్లు పూర్తి దశలో నిర్మాణం కాగా 25 ఇండ్లు వివిధ దశల్లో పురోగతిలో ఉండగా ఈ నెల చివరి నాటికి అన్ని నిర్మాణ పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లను అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎల్ రమేష్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ కుమార్, తహసిల్దార్ రాఘవరెడ్డి, కాంట్రాక్టర్ చంద్రయ్య, ఇరిగేషన్ ఈఈ ఆర్.రమేష్ బాబు, డిఈ సునీల్ కుమార్, ఏఈ ఈ.శ్రీనివాస రావు, ఏఈ వి.నవ్య, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తొర్రూరు : రెండు పడకల ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు.తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న డూప్లెక్స్ రెండు పడకల గదుల నిర్మాణ పనుల పురోగతిని శుక్రవారం కలెక్టర్ శశాంక పరిశీలించారు. 192 డబల్ బెడ్ రూమ్ నిర్మాణాల్లో 96 పూర్తి దశలో రంగులు కూడా వేయడం జరిగిందని, 96 చివరి నిర్మాణ దశలో ఉన్నాయని మిగిలిన 88 గదులకు టెండర్లు పనులు ప్రారంభమయ్యాయని, 64 స్లాబ్ పడ్డాయని, 40 గోడల నిర్మాణం జరిగాయని, 24 ప్రారంభ దశల్లో పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలపగా... 280 గదులను ఒకేసారి లబ్ధిదారులకు అందించే విధంగా తగు చొరవ చూపాలని, జాప్యం చేయకూడదని,192 గదులకు పూర్తి స్థాయిలో వసతులు కల్పించి ఈనెల చివరిలో లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు, కాంట్రాక్టర్ చూడాలని కలెక్టర్ తెలిపారు.88 గదులు మార్చిలోగా పూర్తిచేయాలని, అన్ని పనులకు టెండర్ చేసుకోవాలని, కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అడ్మినిస్ట్రేషన్ రివ్యూ అయి 6 నెలలు అయినప్పటికీ పనుల్లో జాప్యం తగదని హెచ్చరించారు. మున్సిపాలిటీ నుండి మెయిన్ రోడ్, టాయిలెట్స్ డ్రింకింగ్ వాటర్ సప్లై, రన్నింగ్ వాటర్‌ను 135 లీటర్స్ చొప్పున అందజేయాలని, బాత్రూంల నిర్మాణాలను ఎస్‌బిఎం కింద అప్లై చేయాలని, మొదటగా సంపులకు కనెక్షన్స్ ఇచ్చుకోవాలని, పీహెచ్ నుండి డీడీలు కట్టించాలని, ఏ బ్లాక్ ఆ బ్లాక్ 51 కే ఎల్ సంపులను నిర్మించుకోవాలని సూచించారు.789 బ్లాక్ బిల్లును ఎన్పీడీసీఎల్‌కు పే చెయ్యలన్నారు. త్రాగునీరు రన్నింగ్ వాటర్‌ను వేర్వేరుగా అందించుటకు అవసరమగు బోర్ వెల్స్‌ను వేయించుకోవాలని, అర్బన్‌లో ఉన్న పేద ప్రజలకు త్వరగా అందించడం వల్ల కేంద్రం అందించే నిధులకు మనము అర్హులము అవుతామని అధికారులు, కాంట్రాక్టర్లు గమనించాలని తెలిపారు. ఎస్‌బిఎం కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రోడ్లు, డ్రింకింగ్ వాటర్ సైడ్ డ్రైనేజీలు సకల సదుపాయాలతో నిర్మాణం చేయాలని, మొదటి స్పేస్ లోనే తొర్రూర్ పట్టణానికి 280 ఇండ్లు మంజూరు కావడం అదృష్టంగా భావించి అర్హులైన పేదవారికల సహకారం అయ్యేట్లు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి కలెక్టర్ కాంట్రాక్టర్,సంబంధిత శాఖ అధికారులను, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఆర్డిఓ ఎల్ రమేష్, మున్సిపల్ కమిషనర్ కుమార్, తహసిల్దార్ రాఘవరెడ్డి, కాంట్రాక్టర్ చంద్రయ్య, ఇరిగేషన్ ఈఈ ఆర్.రమేష్ బాబు, డిఈ సునీల్ కుమార్, ఏఈ ఈ. శ్రీనివాస రావు, ఏఈ వి.నవ్య, మున్సిపల్ ఏఈ రంజిత్, వార్డు కౌన్సిలర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పశుమిత్రులకు పని భద్రత కల్పించాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి

పశు వైద్య శాఖలో పశు మిత్రులుగా పనిచేస్తున్న పశుమిత్రలకు వేతనంతో పాటు పనిభద్రత కల్పించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశు మిత్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు చిలువేరు సంధ్యతో పాటు పశువు మిత్రులతో కలిసి వేతనంతో పాటు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసిల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమన్న, సంధ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పోషించుకుంటున్న పశువులకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా పశు మిత్రులను ఏర్పాటు చేసిందని తెలిపారు. పశు మిత్రులకు వేతనాలు గుర్తించకపోవడంతో పాటు పని భద్రత లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి ఎలాంటి వేతనం తీసుకోకుండా పశు వైద్య శాఖలో పశువులకు సేవలందిస్తున్నారని తెలిపారు. రైతులకు సంబంధించిన ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల ఆరోగ్య సమస్యలను సమయపాలన లేకుండా రైతులు పిలవగానే వెళ్లి వ్యాక్సిన్లు, టీకాలు, నట్టల మందులు, వ్యాధి నివారణ చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఇందులో ఎక్కువ మంది మహిళలే ఉన్నారని ప్రభుత్వం వారితో వెట్టిచాకిరి చేయించుకుంటుందన్నారు. ఇప్పటికైనా పశు మిత్రలను గుర్తించి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జిట్ట బోయిన సంధ్యారాణి, బక్క రాజేశ్వరి, సంఘీ అనిత, ఒర్రె రజిత పాల్గొన్నారు.

స్కీంల ప్రైవేటీకరణ ఆపి బడ్జెట్ పెంచాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్



నవతెలంగాణ-మహబూబాబాద్

దేశవ్యాప్తంగా అంగన్వాడీ, ఆశా, ఐకేపీ, మధ్యాహ్నం భోజనం వంటి వివిధ స్కీంల పట్ల నిర్లక్ష్యం విడనాడి, స్కీంల ప్రైవేటీకరణ ఆపుచేసి, స్కీంలకు బడ్జెట్ పెంచి, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని దేశ వ్యాప్త నిరసనలో భాగంగా జిల్లా కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తాసిల్ కార్యాలయ అదిధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీములని ప్రైవేటీకరించేందుకు బడ్జెట్లో 60 శాతానికి కోత విధించిందని విమర్శించారు. కరోనా కష్ట కాలంతో పాటు అనేక పథకాలలో వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటూ వారి సంక్షేమాన్ని మాత్రం గాలికి వదిలేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ఆకాశానంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, మరోవైపు చాలీచాలని వేతనాలతో స్కీం వర్కర్లు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, మోయలేని పని భారంతో కునారిల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, స్కీముల ప్రైవేటీకరణ ఆపాలని, బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల స్కీం వర్కర్ల, పేదల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కుమ్మరి కుంట్ల నాగన్న, వివిధ స్కీం వర్కర్స్ యూనియన్‌ల జిల్లా, మండల నాయకులు వెలిశాల సుధాకర్, నీలం కృష్ణవేణి, తోట పుష్ప, లలిత, పవన్, మమత, యాకమ్మ, శైలజ, రాణి పాల్గొన్నారు

క్రీడలకు స్థలాల కేటాయింపు

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్క రాజు పల్లి గ్రామంలో పల్లె ప్రగతిలో భాగంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో శుక్రవారం సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్ ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణం చుట్టూ కొలతలు తీసి వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ మొదలగు క్రీడలకు స్థలాలు ముగ్గు పోసి కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈసీ లింగయ్య, కార్యదర్శి అమరేందర్ రెడ్డి, టిఏ.మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, కరోబార్ అక్తర్ తదితరులు పాల్గొన్నారు.



విక్రమ్ సంతాప సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని వెంకట్రాంపురంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజినల్ కమిటీ సభ్యులు అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు అమరుడు విక్రమ్ స్మారక స్తూపం ఆవిష్కరణ గూడూరు మండల కేంద్రంలో ఈ నెల 11వ తేదీన జరుగు సంతాప సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, రామచంద్రుల మురళి, నందగిరి సత్యం, శెట్టి జగన్నాథం, వల్లాల బిక్షం, రావుల వెంకన్న, గోగుల సాయి, ఇస్లావత్ మంగీలాల్, కొండ బిక్షం, శ్రీను, బంక సంతోష్, అజ్మీర రవి, కావడి కార్తీక్, కొడుకుగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి



నవతెలంగాణ-బయ్యారం

కేంద్ర ప్రభుత్వం పోడు భూముల పై అవలంబిస్తున్న మొండి వైఖరి నశించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆంగోతు శ్రీకాంత్ నాయక్, సేవాలాల్ సేన మహబూబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోడు భూములను వారు సందర్శించి మాట్లాడారు. అర్హులైన వారందరికీ పోడు హక్కు పత్రాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక మండల అధ్యక్షులు జర్పుల శ్రీను నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు దేవోజి నాయక్, నరేష్ నాయక్, హరినాయక్ బోడ బాలు నాయక్ గిరి నాయక్ హరి, శ్రీను, రమేష్, రాము, లచ్చి రామ్, లక్ష్మణ, తులసి, సునీల్, బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేర్ సెంటర్ తనిఖీ

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణ కేంద్రంలోని పశువుల అంగడి ఆవరణలో నిర్మించిన ఎనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబిసి) కేర్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఏబిసి సెంటర్‌కు తీసుకువచ్చిన కుక్కలు తప్పించుకోకుండా చూడాలని, సంతాన ఉత్పత్తి కలగకుండా మగ, ఆడ కుక్కలకు ఆపరేషన్ చేసి జెనెటిక్ ఆర్గాన్స్ ఉత్పత్తి కాకుండా, మరో వాటికి జన్మనివ్వకుండా తగు చర్యలు తీసుకోవడమే ఏబీసీ సెంటర్ యొక్క ప్రధాన ఉద్దేశం అని, కుక్క కరిస్తే రేబిస్ వ్యాధి వస్తుందని తెలియని వారు ఇంజక్షన్ తీసుకోలేకపోతున్నారని, ఒకవేళ కరిస్తే జనరల్ వ్యాక్సిన్ కూడా వేసుకోవాలని, కుక్కల బెడద తీవ్రమవుతున్న నేపథ్యంలో వాటిని పట్టి ఏసీబీ సెంటర్‌కు తరలించాలని, అక్కడ వాటికి ఆపరేషన్ చేయడం జరుగుతుందని, ఆపరేషన్ అనంతరం కుక్కల యొక్క సంతాన ఉత్పత్తి, కోపం కరవాలనే గుణాన్ని కోల్పోతాయని, దీనివల్ల క్రమక్రమంగా వీధి కుక్కలను నివారించవచ్చని అన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు తగు ప్రణాళికలు రూపొందించుకోవాలని చుట్టూ మొక్కలను నాటాలని, మిగిలిన పనులను పూర్తి చేసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా ప్రారంభించుటకు పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఆర్డిఓ ఎల్.రమేష్, మున్సిపల్ కమిషనర్ కుమార్, తహసిల్దార్ రాఘవరెడ్డి, ఎనిమల్ హస్పంద్రీ డాక్టర్ వెంకన్న, మున్సిపల్ ఏఈ రంజిత్, వార్డు కౌన్సిలర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సాగర్ రోడ్‌లో ఈ నెల 13,14 తేదీల్లో నిర్వహించే టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల జయప్రదం చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ కోరారు. శుక్రవారం మహాసభల వాల్ పోస్టర్స్ ను స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ఆవిష్కరించి మాట్లాడారు. మొదటి రోజు ఉదయం ఉపాధ్యాయుల మహా ప్రదర్శన ఉంటుందని, ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి పాల్గొంటారని, సభ ప్రారంభకులుగా కె.శైలజ టీచర్ మాజీ కేరళ ఆరోగ్య శాఖ మంత్రి పాల్గొంటారని తెలిపారు. స్వాగతోపన్యాసకులుగా మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, అతిథులుగా ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ డా. చుక్కా రామయ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొంటారని తెలిపారు.రెండవ రోజు ప్రతినిధుల సభలో రాష్ట్రంలోని విద్యారంగ పరిస్థితులపై, విద్యారంగ సమస్యలపై చర్చ, సమీక్ష, భవిష్యత్ పోరాట కార్యాచరణ ఉంటుందని తెలిపారు. మొదటి రోజు ఉదయం ఉపాధ్యాయుల మహా ప్రదర్శనలో జిల్లా నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు డి.హుస్సేన్, పి.మంజుల, మహబాద్, కురవి మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.సంజీవ, కె.శ్రీనివాస్, ఎం.ప్రవీణ్ కుమార్, కె.ప్రసాద్, ఉపాధ్యాయులు బి.సౌభాగ్య, ఎం. వెంకట్, బి.బాబు, బి. రాంజీ, జీ.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ వలలో పడకండి

ఎస్పీ శరత్ చంద్ర పవర్



నవతెలంగాణ-మహబూబాబాద్

సైబర్ నేరగాళ్లు ఎల్లప్పుడూ ఒక్క అడుగు అడ్వాన్స్ గానే ఉంటున్నారు అని, అతి తెలివిని వాడటంలో మాకు ఎవరూ పోటీలేరు, పోటీరారు అన్నట్లుగా ముదిరి పోతున్నారు. వారు సృష్టించే నకిలీ వెబ్ సైట్‌ల బారిన పడవద్దు అని అని మానుకోట ఎస్పీ శరత్ చంద్ర పవర్ సూచించారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో మాట్లాడారు. ఒకసారి తమ వలలో చిక్కినవారిపైనే కొత్త పద్ధతుల్లో అనేక మార్లు వల విసురుతున్నట్లు తెలుస్తోందనీ ఎస్పీ తెలిపారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన కొంతమంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు కాంటాక్ట్ నంబర్ల కోసం గూగుల్‌లో సెర్చ్ చేస్తున్నారు. ఇలాంటివారిని టార్గెట్ చేసుకుంటున్న సైబర్ కేటుగాళ్లు నకిల కాల్ సెంటర్ల ద్వారా మరోసారి బురిడీ కొట్టిస్తున్నారు అని అన్నారు. సైబర్ బాధితుల ఫిర్యాదుల కోసం సృష్టించిన నకిలీ వెబ్‌సైట్లలో తప్పుడు కాంటాక్ట్ నంబర్లను ఈ మోసగాళ్లు ఉంచుతున్నారని అన్నారు. ఇందుకోసం కేటుగాళ్లు సృష్టించిన నకిలీ వెబ్‌సైట్లను గుర్తించినట్లు తెలిపారు. ఇలాంటి వాటితో జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. బాధితులు నకిలీ వెబ్ సైట్లలో ఇచ్చిన ఫోన్ నంబర్లకు కాల్ చేస్తే.. మోసపోయిన సొమ్మును రికవరీ చేస్తామని ముందుగా మాయమాటలతో కేటుగాళ్లు నమ్మిస్తున్నారని అన్నారు. బాధితుల బ్యాంకు ఖాతా, ఫోన్ నంబర్, అడ్రస్, ఆధార్ నంబర్, సీవీవీ ఇలా పూర్తి వివరాలను నమ్మకంగా సేకరిస్తున్నారని అన్నారు. ఆ తరువాత వీటిని ఉపయోగించి బాధితుల నుంచి మళ్లీ డబ్బు కొట్టేస్తున్నారని అన్నారు. కొంత మంది బాధితులు ఇటువంటి వివరాలు ఇచ్చేందుకు అంగీకరించకపోతే... వారి నుంచి ప్రాసెసింగ్ ఫీజు, ఖర్చుల పేరుతో ఇతర రుసుముల రూపంలో దోచుకుంటున్నారన్నారు. ఇలాంటి వారిని ఆన్‌లైన్‌లో ఆశ్రయించవద్దని, డబ్బులు పోగొట్టుకొన్న బాధితులు 1930 నంబర్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు.

మనఊరు-మనబడి పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన మన ఊరు-మన బడి అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయాలని మహబూబాబాద్ టీఈఓ పి.రామారావు ఆదేశించారు. మహబూబాబాద్ పట్టణంలోని ఎంపీ ఎస్ హరిజన కాలనీలోని మన ఊరు-మనబడి మోడల్ స్కూల్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ మోడల్ స్కూల్ పాఠశాల అయినందున ఎనిమిదో తారీకు లోపు పూర్తిస్థాయి పనులను కంప్లీట్ చేయాలని ఆదేశచారు. తనిఖీ సందర్భంలో బ్యాటరీ ఆఫ్ టాప్స్ జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు నాణ్యతంగా ఉండాలని సకాలంలో పూర్తి చేయాలని కోరారు అలాగే పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అలాగేవిద్యార్థులకు అర్థమయ్యే విధంగా టీఎల్ఎం ద్వారా సులువుగా అర్థమయ్యే విధంగాబోధనా కార్యక్రమాన్ని నిర్వహించాలని నెలకు ఒకసారి తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల ప్రగతిని సమీక్షించాలని కోరారు. డీఈవో వెంట ఏసీజీఈ మందుల శ్రీరాములు, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన బొడిగె బండమల్లు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ పాలకుర్తి మండల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందించినట్లు పరపతి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కమ్మగాని నాగన్న గౌడ్, బండి సోమయ్య గౌడ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరపతి సంఘంలో 150 మంది సభ్యులు ఉన్నారని ప్రమాదవశాత్తు పరపతి సంఘంలో ఉన్న సభ్యుడు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరపతి సంఘం సభ్యులు కమ్మగాని రమేష్ గౌడ్, గూడ దామోదర్ గౌడ్, గిలకత్తుల సుధాకర్ గౌడ్, కమ్మగాని వెంకటేశ్వర్లు, బండి మదర్, బండి కొండయ్య, కుమార్, కమ్మగాని అశోక్, మూల మహేష్, గూడ యాదగిరి, కారుపోతుల వెంకటయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ టీచర్ మల్లికార్జున్ పై దాడిని ఖండిచండి

పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ దేవేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్



బిజెపి, విశ్వహిందూ పరిషత్ వాళ్లు వినాయక చందా ఇవ్వనందుకే ఆగస్టు నెలలో జరిగిన విషయాన్ని పని గట్టుకొని 4 నెలల తర్వాత ఇప్పుడు సరస్వతి అనే టీచర్‌ను ఉపాధ్యాయుడు మల్లికార్జున్ కించపరిచాడనీ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ విమర్శించారు. శుక్రవారం మానుకొండలో బట్టు అంజయ్య భవనంలో జరిగిన సమావేశంలో దేవేందర్ మాట్లాడారు. విద్యార్థులకు పాఠాలు బోధించడం లేదని టీచర్ మల్లికార్జున్ పై అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. నిజంగా ఆటీచర్ దేవుళ్ళని కించపరిస్తే, పుస్తకాలలో లేని సిలబస్ బోధిస్తే ఆ టీచర్‌పై ఫిర్యాదు చేయాలనుకుంటే సంభందిత అధికారులకు తెలియజేయాలి కానీ ఆ టీచర్‌ని అవమానించి బలవంతంగా గుళ్ళోకి తీసుకెళ్ళి బొట్టుపెట్టి, క్షమాపణ చెప్పించడం కులం పేరుతో దూషించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. విద్యాలయాల్లో మతోన్మాదుల ప్రమేయం సిగ్గు చేటు అని అన్నారు. విద్యార్థులకు సిలబస్ లో ఉన్న పాఠం చెబితే వీరికొచ్చే ఇబ్బంది ఏంటో తెలపాలని డిమాండ్ చేశారు. మొక్కించడాలు, బొట్లు పెట్టడం ఎంఈవో, పోలీస్ అధికారాలు ముందే జరగడం మండల విద్యాధికారి, పోలీస్ అధికారులు దీన్ని ఆపకుండా చూస్తూ ఉండడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇలాంటి సంఘటనలపై ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు స్పందించాల్సిన అవసరం ఎంతో ఉందని, టీచర్‌ని అవమానించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు భుక్య సతీష్, హరికృష్ణ, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల చీడపీడలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో కురవి మండలం నేరేడు గ్రామం బాల్య తండాలో నల్ల చేత పీడింపబడుతున్న మిర్చి తోటలను అధికారులు శాస్త్రవేత్తలు రైతులతో కలిసి సందర్శించి పరిశీలించారు. శుక్రవారం హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాల నుండి వచ్చిన శాస్త్రవేత్తలు మిర్చి తోటలో సందర్శిస్తూ నివారణ చర్యలకు తీసుకునే చర్యలను వివరిస్తూ బేఏరియా, లేకానీసిలియన్, బ్యాసిల్లస్, సూడోమోనాస్ లాంటి జీవ శిలీంద్రాలు వాడటం వల్ల చాలా వరకు వీటి ఉధ్రితి తగ్గుతుందని గమనించినట్లు శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. మిర్చి పూతలో వస్తున్న నల్లి నివారణ చర్యల గురించి శ్రీదేవి సైంటిస్ట్ వివరించారు. ఐఐహెచ్ఆర్ బెంగళూరు నుండి రవణప్ప అలాగే ఎంబీఏఐఆర్ బెంగళూరు నుండి రచన, ఎంబీఏఐఆర్ బెంగళూరు నుండి మిధున్, హైదరాబాదు నుంచి డిడిహెచ్ వేణుగోపాల్ రెడ్డి ఉద్యాన అధికారి మహేష్ కెవికె మల్యాల మాలతి, హెచ్ఆర్ఎస్ మల్యాల భాస్కర్ పాల్గొనగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కే. సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శత్రు నాయక్, ఏవో మరిపెడ వీరాసింగ్ శోభన్ బాబు, డోర్నకల్ డివిజన్ అనిత శ్రీ, 50 మంది రైతులు పాల్గొన్నారు. ఇందులో భాగంగానే నాలుగు శిలీంద్రాలను బ్యాక్టీరియాలను పిచికారీ చేసి టెస్ట్ చేయడం కూడా జరిగిందని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి తెలియజేశారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వరికోల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోమ కుంట్ల రాజయ్య అలాగే దొగ్గల రాయపోశు మృతిచెందగా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు నడికూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ చెక్‌ను అందజేసి బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎంపిటిసి శ్రీలత-మల్లారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి డా, మలహల్ రావు, వరికోల్ గ్రామకమిటీ అధ్యక్షులు దేవ్ రమేష్, అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడోవారంలో ప్రెస్‌క్లబ్ కమిటీ ప్రమాణస్వీకారం

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు

నవతెలంగాణ-హనుమకొండ



ఈనెల మూడో వారంలో నూతనంగా ఎన్నికైన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం ఉంటుందని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. శుక్రవారం వరంగల్ ప్రెస్‌క్లబ్ తొలి ఈసీ సమావేశం ప్రెస్ క్లబ్లో అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీ ఈనెల 20 నుంచి 25 మధ్యలో ప్రమాణ స్వీకార కార్యక్రమం, అభినందన సభ నిర్వహించుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. నూతన సంవత్సరం జనవరి-1 సందర్భంగా 591 మంది ప్రెస్‌క్లబ్ సభ్యులకు స్వీట్ల పంపిణిచేపట్టడంపై కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నూతన కమిటీని ప్రెస్ క్లబ్ ఆవరణలోని షాప్ ల యజమానులు సత్కరించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బి అమర్, ఉపాధ్యక్షులు శ్యాం కుమార్, బి శ్రీను, శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు సుధాకర్, వరప్రసాద్, సుధాకర్, బి నరేందర్, విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు హరీష్, శ్రీకాంత్, ఆంజనేయులు, సంజీవ్, నయీమ్ భాష, వేణు గోపాల్, దిలీప్, భరత్‌కుమార్, విజయ రాజులు తదితరులు పాల్గొన్నారు.

హుస్సేన్‌ను సన్మానించిన నాయిని

నవతెలంగా-హనుమకొండ చౌరస్తా



హన్మకొండ కాపువాడకు చెందిన ముదస్సిర్ హుస్సేన్ ఇండో నేపాల్ గ్రామీణ క్రీడలు-2022లో పాల్గొని షాట్ పుట్ క్రీడలో 8 పాండ్ విభాగంలో బంగారు పతాకాన్ని సాధించిన ముదస్సిర్ హుస్సేన్‌ను నయీంనగర్‌లో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి సన్మానించారు. ఈ సదర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ (10.5 మీటర్లతో) మొదటి స్థానాన్ని కైవసం చేసుకుని బంగారు పతాకాన్ని సాధించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా హుస్సేన్ ను ప్రత్యేకంగా అభినందించి జాతీయ స్థాయిలో రాణించి మీ తల్లిదండ్రులకు, మన నగరానికి పేరును తీసుకురావడం గొప్ప విషయమని మరిన్ని వేదికల ద్వారా ఉత్తమ ప్రతిభను కనబర్చి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నసీంజహాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నసీర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో.... జరదేఖో

దళిత కాలనీలో విద్యుత్ వైర్లు కమ్మేస్తున్న చెట్ల కొమ్మలు

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని మాందారిపేట స్టేజి వద్ద దళితవాడలో శాయంపేటకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన విద్యుత్ తీగలకు చెట్ల తీగలు అల్లుక పోయి ఉండడంతో గత నెల రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుంది. రాత్రింబవళ్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దళిత వాడలో తీగలను అల్లుకున్న చెట్ల కొమ్మలను తొలగించి సమస్య పరిష్కారం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

టెన్నికాయిట్ నేషనల్ ఎంపికైన నిషిత్

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురు కుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థి నిషిత్ తెలంగాణ టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్నికాయిడ్ పోటీల్లో నేషనల్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మోతే రాజకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆ విద్యార్థిని అభినందించారు. నేషనల్ ఆడడానికి సిద్దిపేట కోచింగ్ క్యాంప్ ఈనెల 7 నుండి 25 వరకు నిర్వహిస్తారని, అక్కడి నుండి వైజాగ్ లో జరిగే నేషనల్ పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని నిషితను అభినందించారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని రాగంపేట గ్రామానికి చెంది న రాధారపు అశోక్ కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ లోకి చే రారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శ న్‌రెడ్డి బిఆర్ఎస్ కండవాకప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలోఅమలవుతున్న పథకాలను చూసి ప్రజలు బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒడిసి ఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, రా గంపేట సర్పంచ్ భాషబోయిన ఐలయ్య, రాయిడి రవీందర్‌రెడ్డి, మునగాల వెంకటరెడ్డి,నాగెల్లి వెంకట్ నారాయణ, భూసా అశోక్ యాదవ్, ముద్దంగుల రవీందర్, బంధారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవసరార్థులకు అండగా లయన్స్



నవతెలంగాణ-హసన్‌పర్తి

అవసరార్థులకు లయన్స్ క్లబ్ అండగా ఉంటుందని జి ల్లా లీడర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ అజిత్‌కుమార్ అన్నారు. ల యన్స్‌క్లబ్ హసన్‌పర్తి ఆధ్వ ర్యంలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి శ్యాంసుందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతి థిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామంలో మౌళిక వసతుల కల్పన, పేద ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కపాకర్, జోన్ ఛైర్మన్ గంగారపు రజనీ కాంత్, జిల్లా లీడర్షిప్ మెంబర్ చెన్నూరి శ్రీనివాస్, నాగమళ్ళ సుధీర్, గోనెల రా జేందర్, అంగన్‌వాడీ టీచర్ మేకల విజయ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి



కాకతీయ యూనివర్శిటీ వీసీని కలిసిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ యూనివర్సిటీలో గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. రమేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసారు. సుమారు ఒక గంట సేపు కాంట్రాక్ట్ అధ్యాప కుల సమస్యలపై చర్చించారు. వాటిలో ముఖ్యంగా యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలు పెంచాలని, మహిళా అధ్యాపకులకు మెటర్నిటీ సెలవులు ఇవ్వాలని, అకాడమిక్ కన్సల్టెంట్‌గా ఉన్న అధ్యాపకుల డిజిగ్నేషన్ను ఉన్న పేరుని అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా మార్చాలని, కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఉన్న క్యాజువల్ లీవ్స్‌ని నెలకొకటి ఉన్న దాన్ని ఎప్పుడైనా వాడుకునే విధంగా ఆర్డర్ ఇవ్వాలని, పే స్లిప్స్ ఇవ్వాలని, పీజీ వాలివేషన్, గైడ్ షిప్ ఇవ్వాలని, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలని అట్లాగే రాటిఫికేషన్ సర్వీస్ చేయాలని తదితర డిమాండ్ల మీద సుదీర్ఘంగా విసీతో చర్చించారు. వీటన్నింటి పైన విసీ రమేష్ సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్, ప్రధాన కార్యదర్శి ఆర్‌డి.ప్రసాద్, ఉపాధ్యక్షులు డాక్టర్ టి.నాగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ ఫ్రీ స్టైల్ టీం ఎంపిక



నవతెలంగాణ-హసన్‌పర్తి

పూణేలోని సావిత్రి బాయి ఫులే విశ్వవిద్యాలయంలో జనవరి 6 నుంచి 9 వరకు జరుగు అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రెజ్లింగ్ ఫ్రీ స్టైల్ (మహిళా) టీంను ఎంపిక చేసినట్లు కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య సవితాజ్యోత్స్న తెలిపారు. వీరిలో కిట్స్ కళాశాల సుమయ్య తబుస్సుం, జే.మాధురి, యూనివర్సిటీ కాలేజీ పి.మనీషా, వరంగల్ (వెస్ట్) టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ ఎస్.పరమేశ్వరి, ఎ.అఖిల, ఎన్.సుష్మిత, మంచిర్యాల టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ ఉమెన్ కే.అంజలి, పి.వందన, జి.ప్రవల్లికలున్నట్టు తెలిపారు. ఈ జట్టుకు మేనేజర్ ఆసిఫాబాద్ టీఎస్‌డబ్ల్యుఆర్‌డీసీ ఉమెన్ వ్యాయమ సంచాలకులు బి.హారిక వ్యవహరిస్తారని ఆమె తెలిపారు.

యూటీఎఫ్ ప్రచురణలు ఉపాధ్యాయులకు ఉపయోగం



వవతెలంగాణ-సుబేదారి

శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్‌యుటిఎఫ్ నూతన సంవత్సర డైరీ ,వాల్, టేబుల్ క్యాలెండర్లను, అధ్యాపక దర్శనీలను జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ ప్రచురణలు ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉంటాయని, గత సంవత్సరకాలంగా వచ్చిన జీవోలను సంపుటిగా వెలువరించడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా విద్యా రంగపరిరక్షణకు, పదవ తరగ తిలో అత్యున్నత ఫలితాల సాధనకు ఉ కషి చేయాలని పిలుపునిచ్చారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ మాట్లాడుతూ వెంటనే బదిలీల పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకానికి టిఆర్టి నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి బద్దం వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, కోశాధికారి సి సుజన్ ప్రసాదరావు, కార్యదర్శులు నామోజు శ్రీనివాస్, టి లింగమూర్తి, పాక శ్రీనివాస్, ఎస్‌ఏ రవుఫ్, కే రమేష్ ,పి కుమారస్వామి, మండలాల బాధ్యులు టీవీ సత్యనారాయణ, ఏ వేణు మాధవ్, డి రవీందర్ నరసింహమూర్తి,ఈ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి : దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగం పండుగ చేసారని అలాగే అనుబంధ రంగమైన పాడి వ్యవస్థను అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే డెయిరీలు నష్టాల్లో నడిచాయని...కానీ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ సీఎం అయ్యాక పాడి పరిశ్రమను పండుగ చేసారన్నారు. తెలంగాణ పల్లెల్లో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు పాడి పరిశ్రమను చాలా గొప్పగా నిర్వహిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారన్నారు. ఈ విజయ డెయిరీని మరో ముల్కనూర్, కరీంనగర్ డెయిరీలవలె మంచి లాభాల్లోకి తీసుకువచ్చే బాధ్యతను తీసుకోవడమే కాకుండా డెయిరీ ఉత్పత్తులకు మార్కెటింగ్ చేసే బాధ్యతను కూడా తీసుకుంటానని ఆయన అన్నారు. రైతులు పాల సామర్థ్యాన్ని పెంచేందుకు విజయ డెయిరీ అధికారులు యంత్రాంగం కషి చేయాలన్నారు. త్వరలోనే విజయ డెయిరికి ఎన్నికలు నిర్వహించి నూతన పాలక వర్గం ఆధ్వర్యంలో గొప్పగా ముందుకు నడపాలని అన్నారు. నూతన పాలకవర్గం ఆఫీస్ కోసం సిడిఎఫ్ నిధుల నుండి రూ.5 లక్షలు కేటాయిస్తానని ఆయన అన్నారు. పాడి పరిశ్రమ కోసం డీసీసీ బ్యాంక్ నుండి రైతులకు ఋణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,కల్పలత సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జగన్ మోహన్ రావు,కార్పొరేటర్లు విజయలక్ష్మి-సురేందర్,ఇండ్ల నాగేశ్వరరావు,డి.డి ప్రదీప్, డెయిరీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములను నిరుపేదలకు పంచాలి : జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి రక్షించి, ఇల్లు లేని నిరుపేదలకు పంచాలని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారు పరిధిలోని గుట్టల్లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలను శుక్రవారం ఆయన సందర్శించి మాట్లాడారు. సర్వే నెంబర్ 633, 631/1 లలో మొత్తం 270 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. అధికారులు సమగ్ర సర్వే చేసి ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాల కోసం ఇస్తామన్న సీఎం కేసీఆర్ హామీ ఇంతవరకు నెరవేర్చలేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 8 ఏళ్ల గడిచిన ఒక్క పేదోడికి కూడా ఇంటి స్థలం ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల నాయకులు మారపల్లి రవీందర్, సిపిఐ నాయకులు దేవయ్య, సదానందం, అశోక్ పాల్గొన్నారు.

కాజీపేటలో యువకుడు అదృశ్యం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట సిద్ధార్థ నగర్ చెందిన రోహిత్ గత ఒక రెండు రోజుల నుండి కనిపించడం లేదని కాజీపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు కాజీపేట సిద్ధార్థ నగర్ చెందిన క్యాతం విజయ పోలీస్ స్టేషన్కు వచ్చి వారు చిన్న కొడుకు క్యాతం రోహిత్ 18, బీటెక్ సెకండియర్ బిట్స్ నర్సంపేట నందు చదువుతున్నాడు. జనవరి 4న సాయంత్రం అందాజా 6 గంటలకు కాలేజ్కి వెళ్లి ఇంటికి వచ్చాడు. మరల ఇంట్లో నుండి బయటికి వెళ్లి రాత్రి 10 గంటలకు ఇంటికి రావడంతో కుటుంబ సభ్యులు ఎక్కడికి వెళ్లావని పిర్యాది మందలించగా,రోహిత్ రాపిడోలో జాబ్ చేసుకుంటానని చెప్పగా విజయ వద్దని మందలించడంతో బుధవారం రాత్రి 10:45 గంటలకు ఏపీ 36 కే 6035 హీరో హొండా స్ప్లెండర్ మోటార్ సైకిల్ తీసుకుని ఇంటి నుండి వెళ్లిపోయడు. రోహిత్ ఆచూకీ కొరకు కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో తల్లి విజయ శుక్రవారం పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రోహిత్ ఇంట్లో నుంచి వెళ్లేటప్పుడు బూడిద రంగు టీ షర్ట్, నలుపు రంగు పాయింటు ధరించి, ఎత్తు 5.4 అడుగులు, చామన చాయ రంగు, క్రింది పెదవిపై పూత కలిగి, ఎడమ కను బొమ్మ దగ్గర పుట్టుమచ్చ కలదు. ఆచూకీ తెలిసిన వారు 8712685122, 8712685008 నెంబర్‌లలో సంప్రదించాలని సీఐ తెలిపారు.

నలుగురిపై చీటింగ్ కేసు నమోదు

నవతెలంగాణ-కాజీపేట

వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా నడుపుతున్న వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు కాజీపేట సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు కాజీపేట పోలీసులు కాజీపేట ఏరియాలోని ఫాతిమా జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా తీవ్ర మహేందర్, చెవ్వ సాంబరాజు, గబ్బెట కిరణ్, మన్మగంటి రవికుమార్‌లు వారి ద్విచక్ర వాహనాలకునెంబర్ ప్లేట్స్ లను తీసివేసి, ఈ చానల్స్ పడకుండా, పోలీస్ నిఘా నుండి ఉద్దేశంతోనే అవాంఛనీ య సంఘటనల నుండి తప్పించుకోవడానికి పోలీసులను మోసం చేస్తున్నారాని, నిబంధనల కు విరుద్ధంగా వాహనాలు నడుతుండడంతో అట్టి నలుగురు వ్యక్తులపై కాజీపేట పోలీస్ స్టేషన్లో చీటింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని, నిబంధన విరుద్ధంగా వాహనాలు నడిపిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని అన్నారు.

మృతుని కుటుంబానికి సాయం



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామానికి చెందిన గూడూరి కార్తీక్ ఇటీవల మతి చెందగా ఆయన కుటుంబానికి శుక్రవారం ఇనుగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహాయాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ 15వ డివిజన్ అధ్యక్షుడు ఎలగొండ ప్రవీణ్ మాట్లాడుతూ కార్తీక్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్చార్జ్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తన ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయంతో పాటు 50 కేజీల బియ్యాన్ని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమరారెడ్డి నాయకులు కటకం సురేందర్, బెజ్జల కుమారస్వామి, పత్తిపాక తిరుపతి, మద్దెల కనకయ్య, కర్రు కుమారస్వామి, కొత్తపల్లి స్వామి, వీరన్న, ప్రవీణ్, రంజిత్, కోదండపాణి, సుధాకర్ పాల్గొన్నారు.

గౌరవాధ్యక్షులుగా రాజేందర్ ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూర్



పరకాల డివిజన్‌పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్‌ఫోరం (టీఎన్జీవోస్) అనుబంధ సంఘం గౌర వాధ్యక్షులుగా మండలంలోని నాగయ్యపల్లిలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి రాజేందర్ ఎన్నికయ్యారు.శుక్రవారం డివిజన్‌స్థాయి కార్యదర్శుల సమావేశం శాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో జరగగా సభ్యులు రాజేందర్‌ను గౌరవాధ్యక్షుడిగా ఎన్నుకున్నట్టు తెలిపారు.రాజేందర్ మాట్లాడుతూ కార్యదర్శుల సంక్షేమానికి కషి చేస్తానని తన ఎన్నిక సహకరించిన పంచాయతీ కార్యదర్శులకు టీఎన్జీవోస్ అధికారులకు కతజ్ఞతలు తెలిపారు.

టేబుల్ టెన్నిస్ కోర్టు ప్రారంభోత్సవం

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్లో నూతన టేబుల్ టెన్నిస్ కోర్ట్‌ను రైల్వే ఇనిస్టిట్యూట్ చైర్మన్, కాజీపేట ఎలక్ట్రికల్ లోకో షెడ్ డిఈఈ ప్రశాంత క్రిష్ణసాయి, వైస్ చైర్మన్, కాజీపేట డీజిల్ లోకో షెడ్ డిఎంఈ సందీప్‌కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ లోని ఇండోర్ గేమ్స్, బిలియర్డ్స్, క్యారమ్స్, చెస్, షటిల్ బ్యాడ్మింటన్, గ్రంథాలయ, జిమ్‌లతో పాటు రైల్వే స్టేడియం ను రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ సభ్యులు మానసిక ఉల్లాసం కొరకు వినియోగించుకోవాలన్నారు. రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఇనిస్టిట్యూట్‌ను మరింతగా అభివృద్ధి చేసేందుకు మావంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ కమిటి సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ రాజయ్య, ట్రెజరర్ రాజేశ్వరరావు, సభ్యులు ప్రశాంత్, ప్రవీణ్, ప్రశాంత్, ధరావత్ రఘు, మాధవరావు, గుర్రం సుధాకర్ రావు, జయసింహా, లక్ష్మి నారాయణ, మూర్తి, సాయిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేబిలైజర్ మిషన్ పంపిణీ

నవతెలంగాణ-మట్టెవాడ



ఆస్తమాతో బాధపడుతు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న వరంగల్ రైల్వే గేటు ప్రాంతానికి చెందిన రామ కోటేశ్వరరావుకు వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైల్వే గేట్ నేబిలైజర్ మిషన్ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా మంచానికే పరిమితమై తీవ్రమైన అస్తమాతో బాధపడుతున్న కోటేశ్వరరావు పరిస్థితి ట్రస్టు దష్టికి రావడంతో అస్తమా మిషిన్ ను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌తోపాటు కోఆర్డినేటర్ మోహన్, వారణాసి, సభ్యులు శైలజ, నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆటలు మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబాలని ఎస్సై దేశిని విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పేపర్ పతంగుల ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ప్రతిఒక్కరు భాగస్వాములై ప్రకృతిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారాంకర్ట, ప్రధానోపాధ్యాయులు గూడూరు లక్ష్మణ్, ఉపాధ్యాయులు నాగరాజు,వెంకట్, వెంకటేశ్వర్లు, పూర్ణచందర్, ప్రవీణ్, అరుణ, సంధ్య సుచిత్ర, జ్యోత్స్న, శృతి, స్వప్న, సరిత, దేవిక, మౌనిక, సబీహా, రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

సంబురంగా ముగిసిన టీపీజేఎంఏ క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కళాశాలల కరస్పాండెంట్స్‌కి క్రికెట్ పోటీలు శుక్రవారం ఘనం గా ముగిసాయి. గత రెండు రోజులుగా అనంతసాగర్ ఎస్సార్ ఇంజనీరింగ్ కాలే జ్ స్టేడియంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి, తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజెస్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మూడు రోజుల కార్యక్రమంలో చివరి రోజు ప్రథమ, ద్వితీయ బహుమతి పొందిన క్రికెట్ జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు వరదారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అన్ని కళాశాలల కరస్పాండెంట్స్ మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడడంతో పాటు కలిసికట్టుగా పనిచేసే అవకాశాలు ఉంటాయన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల శారీరక మానసికఆనందాన్ని పంచడమే కాక మనలో ఉన్నటువంటి ఐకమత్యాన్ని తెలియజేస్తాయన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీజేఎంఏ జిల్లా అధ్యక్షులు జి.అమరేందర్ రెడ్డి, కార్యదర్శి జి.సురేందర్ రెడ్డి, కోశాధికారి జే.రాజు తదితరులు పాల్గొన్నారు.

కేయూ వ్యాయామ ఉపాధ్యాయుడికి అవార్డు ప్రధానం

నవతెలంగాణ-హసన్‌పర్తి



కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల అధ్యాపకుడు ఎడ్ల సురేందర్‌కు వ్యాయమ విద్యలో అత్యుత్తమ సేవలకు గాను అవార్డు లభించింది. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ అఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్, ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ అసోసియేషన్, హైదరాబాద్ వారు ఈ అవార్డును ప్రధానం చేసారు. దేశ వ్యాప్తంగా వ్యాయమ విద్యలో అత్యుతమ ప్రతిభ కనపరిచిన వ్యాయమ అధ్యాపకులను ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు. తెలంగాణాలో మొత్తం ఇద్దరు ఈ అవార్డుకు ఎంపిక కాగా కాకతీయ విశ్వవిద్యాలయ పరిదిలో ఎడ్ల సురేందర్ ఒకరు ఎంపికైనట్లు కేయూ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య టి.రమేష్ తెలిపారు. ఈ అవార్డు కింద జ్ఞాపిక, శాలువా, ప్రశంసా పత్రం హైదరాబాద్‌లో నిర్వాహకులు పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాథోడ్, వైఎంసిఏ ప్రిన్సిపాల్ శ్యంసన్‌సామ్యేల్, ఆచార్య చిన్నపరెడ్డి, గుల్బర్గా విశ్వవిద్యాలయ ఆచార్యులు ఆచార్య పెసోడి, ప్రొఫెసర్ రాజేష్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా కేయూబోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అవార్డు పొందిన సురెందర్‌ను అబినందించారు.

ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలకు దిశా దశ నిర్దేశం

నవతెలంగాణ-మట్టెవాడ

గత నాలుగు ఐదు రోజులుగా ఏఎస్ఎం కళాశాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తూర్పు నియోజకవర్గంలో ని పలూ డివిజన్ల నాయకులు కార్యకర్తలతో సమ్మేళనాన్ని ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ నిర్వహించారు. శుక్రవారం వరంగల్ 27, 33 వ డివిజన్ సంబంధించిన అభివృద్ధి పనులు,వార్డులోని సమస్యల పరిష్కారం, బీఆర్ఎస్ పార్టీ నిర్మాణంపై అయా డివిజాన్ల కార్పొరేటర్ల ఆధ్వర్యంలో డివిజన్ల అధ్యక్షులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ నిర్మాణం డివిజన్లో జరుగుతున్న అభివద్ధి పనులు రోడ్ల డ్రైనేజీలు ఇతర అభివద్ధి పనుల పైన సమస్యల పైన కులంకషంగా చర్చించి కార్యకర్తలకు దశ దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ లు వరంగల్ తూర్పు నియోజకవర్గం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక అభివద్ధి పనులకు నిధులను మంజూరు చేశారని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి దక్కుతున్నాయని ఇది ప్రజల్లోకి బలంగా తీసుకు వళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, అరుణ కుమారి, జెడ్‌ఆర్‌సిసి మెంబర్,బిఆర్ ఎస్ నాయకుడు చింతాకుల సునీల్,మాజీ కార్పొరేటర్ జారతి రమేష్,మాజీ మార్కెట్ చేర్మెన్ టి రమేష్ బాబు,డివిజన్ అధ్యక్షులు యాకుబ్, విజయ్ కూరగాయల మార్కెట్ చేర్మెన్ జారతి శ్రీనివాస్పాల్గొన్నారు.



అవగాహనతోనే పథకాలు విజయవంతం : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పథకాలు అవగాహనతో చేపడితేనే విజయవంతం అవుతాయని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రగతి సమావేశ మందిరంలో తెలంగాణ క్రీడప్రాంగణాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, కంటివెలుగు కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో702 క్రీడా ప్రాంగణాలలో 90శాతం పూర్తి చేయడం జరిగిందని మిగతా క్రీడా ప్రాంగణాలను దాతల సహకారాన్ని కోరాలని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జనవరి 18వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడత కంటివెలుగు కార్యక్రమం అవగాహనతో ప్రణాళికా బద్దంగా చేపట్టి విజయవంతం చేయాలన్నారు.38 బృందాలు ఏర్పాటు చేశామని, సుమారు 10మందితో వైద్యాధికారి, ఆప్తమాలజిస్ట్, హెల్త్ సూపర్ వైజర్, ఇద్దరు ఏ.ఎన్.ఎమ్స్, ముగ్గురు ఆశ కార్యకర్తలు బృందంలో ఉంటారని, ప్రతిరోజు ఈబృందం300 మంది 18 సంవత్సరాల నుండి ఆ పై వయసున్న ప్రతి ఒక్కరికి కంటి పరీక్ష చేయాలన్నారు. పరీక్ష అనంతరం రీడింగ్ అవసరమున్న ప్రతి ఒక్కరికి అదే రోజు కళ్ళ జోడు అందజేయడం జరుగుతుందన్నారు. చూపు తీవ్రతను బట్టి అవసరమైన వారికి మందులు వ్రాయడం, ఆపరేషన్‌లకు చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. డిఆర్‌డిఓ శాఖ నుండి ఏపిఎమ్‌లు సిపిఎలతో, మెప్మా అర్బన్ సిబ్బంది సహకరించాలన్నారు. రవాణా కొరకు అవసరమైతే వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి గ్రామంలో విస్తృత ప్రచారం చేస్తూ, ఇంటింటికి సమాచారం చేరవేయడమేగాక కంటి వెలుగు శిబిరంకు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చిన వారి పూర్తి వివరాలు ఇంటి నెంబర్ సెల్ నెంబర్‌తో సహా తీసుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేసేందుకు మిషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు.ప్రోగ్రాం అధికారిగా డాక్టర్ అంబరీష్ ఉంటారని తెలిపారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తారన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, వైద్యాధికారి హరీష్ రాజు, డిఆర్‌డిఓ సన్యాసయ్య, పంచాయతీ అధికారి సాయిబాబా ఎంపిడివోలు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ విస్తరణతోటే రైతులు బలోపేతం..

ఆయిల్ ఫామ్ పంట విస్తరింప చేస్తేనే రైతాంగం బలోపేతం అవుతుందని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఆయిల్ ఫామ్ పంట విస్తరణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పట్ట విస్తరణకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయిల్ ఫామ్ మంచి ఆదాయం నిచ్చే పంటఅని,వరి,పత్తి వంటి పంటలను ప్రభుత్వం తగ్గిస్తున్నందున స్థిర ఆదాయాన్నిచ్చే పామాయిల్ పంట సాగు చేపట్టాలన్నారు. దేశవ్యాప్తంగా నూనెల కొరత ఏర్పడటంతో భారతదేశంసైతం ఆయిల్ పంటలపై దృష్టి సారించిందని, తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లాలో 6700 ఎకరాలకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు.ఇప్పటివరకు 3300 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు వచ్చారని మరింత మంది ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. విస్తరింప చేయాల్సిన ఆవశ్యకత అధికారులపై ఉందన్నారు.వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో రైతులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు క్షేత్రస్థాయిలో పర్యటించాలని పామాయిల్ పంట సాగుపై అవగాహన పెంచేందుకు తొర్రూరు మండలం హరిపిరాలలో 45 ఎకరాలలో ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శింపచేయాలన్నారు. ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని సర్పంచులు, ఎంపిటిసిలతో రైతులకు పామాయిల్ పై అవగాహన పెంచినట్లయితే మరింత మంది రైతులు చేపట్టేందుకు ఆసక్తి చూపుతారన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా లక్ష్యాలను రూపొందించుకొని నిర్ధీత సమయంలో సాధించగలిగితే జిల్లాలో పామాయిల్ విస్తరణ మరింత వేగవంతంగా పుంజుకుంటుందన్నారు. ఫలితాలు సాధిస్తేనే ప్రగతి ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కేవైసీ పథకాన్ని ప్రతి ఒక్క రైతుకు వర్తింప చేయాలన్నారు. విడతకు 2000 చొప్పున మూడు విడతలుగా 6000 రైతుకు అందుతాయన్నారు.ప్రభుత్వం అందించే లబ్ది అర్హులైన రైతుకు అందకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కేవైసీ చేయించుకున్న ప్రతి రైతు బ్యాంకుకు వెళ్లి కేవైసీ చేయించుకోవాలని ఆధార్ లింకేజీ ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు.జిల్లాలోని 98 343 మంది రైతులకు గాను 93 100 రైతులకు ఈ కేవైసీ చేసి 90శాతంతో ఉన్నామన్నారు. కేవలం 5243 మంది రైతులకు చేయించవలసి ఉందన్నారు. 1-1-2019 కి ముందుగా పట్టా భూములు ఉన్న రైతులు ఈ కేవైసీ పథకానికి అర్హులని పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ వ్యవసాయ సహాయ అధికారులు వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు ఉద్యాన శాఖ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కేసీఆర్ ఎజెండా : కడియం శ్రీహరి

గెలుపోటములు సహజం : జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి - దేశానికి యువశక్తి అవసరం : మాజీ ఎంపీ సీతారాంనాయక్



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు స్థానంలో ఉంచాలని, అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా సీఎం కేసీఆర్ ముందుకెళ్తున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం కడియం ఫౌండేషన్ సహకారంతో కడియం యువసేన ఆధ్వర్యంలో 3వ సీజన్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ 22 రోజులుగా 72 జట్లతో సాగిన ఈ పోటీల్లో మొదటి బహుమతి కంచనపల్లి, ద్వితీయ బహుమతి ధర్మసాగర్ జట్లు గెలుపొందగా, విశిష్ట అతిథులుగా జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, మాజీ ఎంపి సీతారాం నాయక్ హాజరై బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా క్రీడల కన్వీనర్, రాష్ట్ర రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షుడు, రూరల్ రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బెలిదే వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో కడియం మాట్లాడుతూ ఆలోచన చేయడం కాదు, అమలు చేసే సంకల్పమే గొప్పగా సీఎం కేసీఆర్ భావిస్తారని మొదటగా గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో 22రోజులుగా సాగిన ఆటల్లో ఏలాంటి విభేదాలు లేకుండా నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కడియం యువసేన బృందానికి అభినందనలు తెలిపారు. గడిచిన మూడేండ్ల కాలంలో క్రీడలను ప్రతీ ఏటా నియోజక వర్గ పరిధిలో ధర్మసాగర్, జాఫర్‌ఘడ్ మండలాల్లో జరిపి, నమిలిగొండలో ప్రస్తుతం జరిగిన పోటీలలో 72జట్లు పాల్గొని, మొదటి, రెండో బహుమతి అందుకోవడం పట్ల ఇరుజట్లకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశమంతటా ఎలా అందించవచ్చోననే మోడల్ గా రాష్ట్రాన్ని పరిచయం చేస్తూ, బీఆర్ఎస్ జాతీయపార్టీగా ఏర్పాటు చేశారన్నారు. పార్టీ ఏర్పాటుతో విపక్షాలు భయపడ్తున్నరని, ఇక్కడ పథకాలు అమలు సాధ్యమైనప్పుడు, దేశంలో ఎందుకు కాదో, ఇవన్నీ అమలు చేసి సమాధానమివ్వాలని, లేదంటే తమపై విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. కడియం శ్రీహరి తెల్లకాగితమని ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు తెలుసునని, నీతి, నిజాయితీకి మారుపేరుగా, సహకారాన్ని అందిస్తున్నామని అన్నారు. కష్టపడే తత్వముంటే ఎదుగుతారని, అవకాశాలు అందిపుచ్చుకుని జీవితంలో స్థిరపడాలని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. పౌల్ట్రీ ఫామ్ స్వయం వ్యాపారంతో ఎదుగుతున్న వైస్ ఎంపీపీ సరితా నర్సింహ దంపతులను అభినందించారు. కోట్లు ఉన్న అదానీ, అంబానీ కంటే పదివేలుండి 2వేల సాయం చేసేవారు వారి కంటే గొప్పగా భావిస్తానని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎవరికీ తన సాయం కావాలన్నా అందుబాటులో ఉంటానని తెలిపారు. దేశానికి యువశక్తి అవసరమని మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. ఆటలో గెలుపు ఓటములు సహజమని, క్రీడలతో పాటు, చదువు కూడా ముఖ్యమని, కేసీఆర్ క్రీడాకారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి క్రిష్టా రెడ్డి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్ రావు, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు మారుజోడు రాంబాబు,సర్పంచులఫోరం అధ్యక్షుడు పోగులసారంగపాణి, మామిడాల లింగారెడ్డి, వైస్ ఎంపిపి సరితానర్సింహ, సర్పంచులు డ్యాగల ఉప్పలస్వామి, కోతి రేణుకా రాములు, నాగరబోయిన మనెమ్మ, యాదగిరి, లోడేం రజిత, రవీందర్, రుప్లానాయక్, గవ్వాని నాగేశ్వర్, అనిత సుధాకర్ బాబు, చిట్లస్వరూప, ఉపేందర్, నవ్య, ఎర్రబెల్లి శరత్,అన్నెపు అశోక్, అయోధ్య, రమేష్, సంపత్‌రెడ్డి, రాజిరెడ్డి, ఎంపిటిసి బూర్ల లతా శంకర్, వెంకట స్వామి, రజాక్ యాదవ్, నర్సింహులు, దేవేందర్, ఏఎంసి మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, సీనియర్ నాయకులు ఇల్లందుల సుదర్శన్, మారేపల్లి క్రిష్ణ మోహన్ రెడ్డి, శ్యాం రెడ్డి,రాజేష్ నాయక్, స్వామి నాయక్, బానోత్ శారద, దాసరి అనిత, వంగాల జగన్మోహన్ రెడ్డి, జనగాం యాదగిరి, నీరటి ప్రభాకర్, కడియం యువసేన నాయకులు ఎల్మకంటి నాగరాజు, హఫీజ్, లోనే శ్రావణ్, బూర్ల రాజు, సుమన్ నాయక్, మహేష్ పాల్గొన్నారు.

స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి







నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ ముందు ఐకెపి వివో ఏలు మధ్యాహ్న భోజన కార్మికులు ఇతర కార్మిక రంగాల కార్మికులు సిఐటియు మండల కార్యదర్శి జయరాజ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహమ్మద్ అన్వర్ ఆబిద్ అలీకి స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండం అందించడమైనది. ఈ సందర్భంగా జల్లె జయరాజు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల నుండి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న ఐకెపి వివో ఏ మధ్యాహ్న భోజనం కార్మికులు అంగన్వాడీ ఆశ గ్రామీణ ఉపాధి హామీ సర్వ శిక్ష అభియాన్ తదితర 72 స్కీంలలో దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లుగా పనిచేస్తున్నారు. ఇందులో దేశంలో ఒక కోటి మంది మన తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లుగా గత 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ఈ స్కీం ల ద్వారా ప్రభుత్వ సేవలను గ్రామీణ పట్టణ గిరిజన ప్రాంతంలో ఉన్న అత్యంత పేదలకు అందించడంలో ఈ కార్మికులు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికమంది ఉన్నారు. అత్యంత కీలక పథకాల నిర్వహణలో పనిచేస్తున్న వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ఒకవైపు ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర ధరలు మరోవైపు చాలీచాలని వేతనంతో స్కీం వర్కర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించిందని, పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం ఇవ్వాలని ఉద్యోగ బాధ్యత కల్పించాలని స్కీముల ప్రైవేటుకరణ ఆపాలని తీర్మానం చేసింది. ఈ నిర్ణయం జరిగి 8 సంవత్సరాలు దాటింది అయినా కేంద్ర ప్రభుత్వం వీటిని అమలు చేయకపోవడం స్కీం వర్కర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్కీముల రక్షణ స్కీం వర్కర్ల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, ఐసిడిఎస్, ఎండిఎంఎస్ ఎన్‌హెచ్ఎం తదితర స్కీముల ప్రైవేటీకరణ ఆపిబడ్జెట్ పెంచి బలోపేతం చేయాలన్నారు. స్కీం వర్కర్లందరికి కనీస వేతనం నెలకు రూపాయలు 26,000, నెలకు 10000 పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, గ్రాటివిటీ మొదలైనవి సామాజిక భద్రత చర్యలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడులను ఉపసంహరించు కోవాలని స్కీం వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచనపల్లి వెంకన్న, మల్లెపాక మంగమ్మ, గుజ్జునూరి కేతమ్మ, కలమ్మ, నరేందర్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆవుల వెంకన్న పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల అందరిని పర్మనెంట్ చేయాలి.

సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు

నెల్లికుదురు : వివిధ స్కీముల కింద పనిచేస్తున్న అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి ఉపాధి హామీ వారినందర్నీ ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తాహసిల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాహసిల్దార్ యోగేశ్వరరావుకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో స్కీం వర్కర్ల సమస్యల కోసం పోరాటాలు ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ మండలంలో వివిధ రంగాల్లో స్కీముల కింద పనిచేస్తున్న వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఇస్సంపెల్లి సైదులు. అంగన్వాడీ యూనియన్ నాయకురాలు పద్మ సరస్వతి ఎల్లమ్మ సునీత సుభద్ర వెంకటలక్ష్మి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

బయ్యారం : మండల కేంద్రంలో అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకేపీ, ఉపాధి హామీ 72 రకాల స్కీంవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత సిఐటియు పిలుపు మేరకు మండల తహసిల్దార్ రమేష్‌కు శుక్రవారం మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వల్లాల వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆర్.మల్లికాంబ, బి.ఉపేంద్ర, రమణ,స్వప్నపద్మ కమల పాల్గొన్నారు.

గార్ల : అరకొర వేతనాలతో దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్న స్కీమ్ వర్కర్ల కు ఉద్యోగ భద్రత కల్పించి వారికి కనీస వేతనాలు చెల్లించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా సిఐటియు అధ్వర్యంలో స్థానిక ఎంపిడివో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్కీమ్ వర్కర్ల కు ఉద్యోగ భద్రత,రిస్క్ అలవెన్స్, ఇన్సూరెన్స్, రెగ్యులరైజేషన్, కనీస వేతనాలు, పించనుల డిమాండ్‌లను పరిష్కరించాలని ఎంపిపి మూడు శివాజీ చౌహాన్‌కు వినతిపత్రం అందించారు. ముందుగా స్థానిక మంగపతిరావు భవనం నుండి ఎంపిడివో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. మౌనిక, టి.పద్మ కె.శోభ, రమణ, రామాదేవి, నమ్మి వసంత, విక్టోరియా, నీలాదేవి, సుజాత, వినోద, కృష్ణ కుమారి, ఉమా, సుగుణ, రమా, లక్ష్మీ రేణుక, పద్మ, రజిని తదితరులు ఉన్నారు.

ఆరోగ్య తెలంగాణాలో భాగమే 'కంటి వెలుగు'

స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కంటి వెలుగు పథకంతో ఆరోగ్యతెలంగాణగా మార్చాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ అడుగులు వేస్తున్నారని రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటి కొండ రాజయ్య అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్టంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుందని అన్నారు. ఈ పథకాన్ని ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తుందని పేర్కొన్నారు. ఈనెల 18నుంచి గ్రామ, గ్రామాన ఈకార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామంలో జనాభా ప్రాతిపదికన కంటి వెలుగు పథకంతో కంటి చూపు లోపాలున్న వారికి ఉపయోగపడేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజల్లో అవగాహన కల్పించి, ప్రజలు సద్వినియోగం చేసుకోనే వీలుగా చూడాల్సిన బాధ్యత తమదేనన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఎంపిపి కందుల రేఖ గట్టయ్య ఎమ్మెల్యేను, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గ ప్రోగ్రాం ఇంచార్జీ, జెడ్పీటిసి మారపాక రవి, ఎంపిపి కందుల రేఖ గట్టయ్య, ఏఎంసి చైర్మన్ గుజ్జరి రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, జైపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గట్టు రమేష్, ఏ. బాలరాజు, సర్పంచ్ తాటికొండ సురేష్, కోమల్ల సర్పంచ్ బొల్లపల్లి మంజుల, ఏఎంసీ డైరెక్టర్ పెంతల రాజ్ కుమార్, వరుణ్, ఇల్లందుల శ్రీనివాస్, వెంకటస్వామి, ఎల్. చిరంజీవి, ఆకారపు అశోక్, జ్యోతిరెడ్డి, పావని, మౌనిక, రమ్య, జోగు వినయ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులపై మంత్రి ఎర్రబెల్లి సమీక్ష



నవతెలంగాణ-పాలకుర్తి

అభివృద్ధి పనులపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు శనివారం సమీక్ష నిర్వహించనున్నారని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీరమనేని యాకాంతరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదార్ తో కలిసి ఆయన మాట్లాడుతూ మండలంలోని పాలకుర్తి, వల్మిడి, బమ్మెర, చెన్నూరు గ్రామాల్లో జరుగుతున్న టూరిజం ప్యాకేజీ లోని పర్యాటక పనులు, రిజర్వాయర్ పనులను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం పనుల పురోగతిపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రితో పాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ చైర్మన్ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహిస్తారని వివరించారు.సమీక్షసమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కురి శ్రీనివాసరావు, దేవ స్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు అండగా నిలవాలి

జెడ్పీటీసీల పోరమ్ జిల్లా అధ్యక్షులు బొల్లం అజయ్ మణికంఠ



నవతెలంగాణ-రఘునాథపల్లి

తెలంగాణ మాదిరిగా మిగతా 27 రాష్ట్రాలు సంక్షేమ అభివృది సాధించాలంటే యావత్ ప్రజానీకం భారత రాష్ట్ర పార్టీకి అండగా నిలవాలని జనగామ జిల్లా జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు బొల్లం అజయ్ మణికంఠ, మార్కెట్ డైరెక్టర్ నూనె ముంతల యాకస్వామి గౌడ్, మహిళా మండల అధ్యక్షురాలు తిప్పారపు మమత అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం మాదారం వివిధ గ్రామాల్లో పార్టీ కరపత్రాలను పంపిణీ చేసి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను ఆదుకుంటూ అండగా పార్టీ ఉంటదని, మనకోసం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఉన్నారని వారు అన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో పార్టీకి మళ్లీ పూర్వ వచ్చిందని ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎగిరేది గులాబ్ జెండాలని వారు అన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని, అన్ని వర్గాల ప్రజలు పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జిలో కుంట్ల సుజన్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, గుడి రాంరెడ్డి, కుమార్ మాజీ సర్పంచులు ఆరూరి శ్రీనివాస్, జేరిపోతుల మహేందర్, ఉప్పలయ్య, ఐలయ్య, చంద్రయ్య, మల్లారెడ్డి, నర్సింహులు, మండల సోషల్ మీడియా ఇంచార్జి జోగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల సర్పంచ్‌కు సన్మానం చేసిన ఎమ్మెల్సీ కడియం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామ సర్పంచి చిట్ల స్వరూపరాణి భూపాల్‌రెడ్డిలను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి శుక్రవారం శాలువ, మెమెంటో సన్మానం చేశారు.

కంటి వెలుగు కార్యక్రమం పై అవగాహన సదస్సు



నవతెలంగాణ-కొడకండ్ల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సురేంద్రనాయక్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు ఆశా వర్కర్లకు కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు స్పెషలాఫీసర్ వినోద్ కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకన్న, వైద్యాధికారులు విష్ణు హరి కృష్ణ, ఏపీవో కుమారస్వామి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి : కవిరాజు



నవతెలంగాణ-పెద్దవంగర

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని పెద్దవంగర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాపాక కవిరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన సీఆర్పీలతో కలిసి బడి బయట పిల్లల ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా కవిరాజు మాట్లాడుతూ బడీడు పిల్లలందరినీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తమ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఈనెల 18 వరకు ఇంటింటి సర్వే చేపడుతుందని తెలిపారు. ప్రత్యేక కార్యాచరణతో 0-14 సంవత్సరాలు, 15-19 సంవత్సరాల వయస్సు గల బడి బయట పిల్లల వివరాలను సేకరించి, స్థానిక పాఠశాలలో చేర్పిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు నిరంజన్, రమాదేవి పాల్గొన్నారు.



డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణ శివారులోని డంపింగ్ యార్డ్ సర్వే నెంబర్ 110/1 లో 14 ఎకరాల భూమి పూర్తిస్థాయిలో వినియోగంలోకి లేకుండా నిరుపయోగంగా ఉందని ఈ స్థలాన్ని లేఅవుట్ చేసి బౌండరీలు ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రాక్టర్లు తీసుకువచ్చిన చెత్తను మొదట్లోనే వేసి కాల్చడం పై అసహనం వ్యక్తం చేశారు. ప్రతిట్రాలీ కూడా తడి చెత్త, పొడి చెత్త వేరుగా ఏర్పాటు చేసిన షెడ్డు వరకు తీసుకురావాలని, తడి చెత్తతో కంపోస్టు తయారు చేసుకోవాలని, టాయిలెట్స్ రన్నింగ్ వాటర్, కరెంటుతో పాటు పని సమయంలో ఒక అదనపు మనిషిని కేటాయించాలని, లోపలి వరకు ట్రాలీలు రావాలని తెలిపారు. భూమిని లేఅవుట్ గా చేసి బోర్డులను కేటాయించాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కాలుష్య నివారణ మొక్కలను విస్తారంగా డంపింగ్ యార్డ్ లో చుట్టు పక్కల నాటాలని, నిర్మాణాల షెడ్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, చెత్తను కాల్చరాదని, పక్కనున్న తండాలకు పర్యావరణానికి హానికరంగా మార్చకూడదని, సెగ్రిగేషన్ షెడ్ల ద్వారా తడి, పొడి చెత్తను వేరు చేయాలని, ప్రణాళిక బద్ధంగా డంపింగ్ యార్డ్‌ను వినియోగించుకోవాలని, అక్రమణకు గురి కాకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఆర్డిఓ ఎల్ రమేష్, మున్సిపల్ కమిషనర్ కుమార్, తహసిల్దార్ రాఘవరెడ్డి, మున్సిపల్ ఏఈ రంజిత్, వార్డు కౌన్సిలర్లు, అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల, కర్షకుల పక్షపాతి 'నవతెలంగాణ'



నవతెలంగాణ-గార్ల

కార్మికులు, కర్షకుల హక్కుల నిరంతరం ప్రభుత్వానికి తెలియ పరుస్తూ కార్మికులు, కర్షకులకు పక్ష పాతిక నవతెలంగాణ పత్రిక నిలుస్తుందని జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్,ఎస్సై బానోత్ వెంకన్నలు అన్నారు. స్థానిక రక్షక భట నిలయంలో నవతెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌లను శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు.కరోనలాంటి క్లిష్టమైన పరిస్థితులలోనూ నవతెలంగాణ అటూ ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా నిలిచిందన్నారు. నూతనమైన మార్పులతో ఆకర్షణీయమైన డిజైన్‌లతో నవతెలంగాణ పత్రిక క్యాలెండర్ బాగుంటుందన్నారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సరం మరియు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఎంపిటీసి లు శీలం శెట్టి రమేష్, భట్టు నాగరాజు, సిపిఎం జిల్లా నాయకులు జిల్లా కందునూరి శ్రీనివాస్, భూక్యహరి, లయన్స్ క్లబ్ సభ్యులు తునగర్ విజయ్, ఎన్‌డి, సిపిఎం నాయకులు జి.సక్రు, యం.శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిమిట్టలో హోమియో వైద్య శిబిరం



నవ తెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో హెూమియో వైద్య శిబిరం హెూమియో వైద్యాధికారి రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామ పంచాయతీ ఆవరణంలో నిర్వహించే శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మాలోత్ సునీత బాబు సింగ్ ప్రారంభించారు. శిబిరంలో 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. శిబిరానికి హాజరైన వారికి హెూమియో వైద్యం పట్ల తీసుకోవలసిన పలు జాగ్రత్తలు గురించి సూచించారు. శిబిరంలో హెూమియో ఫార్మసిస్ట్ అన్వర్, సిబ్బంది మనోహర్, సంజీవరావు, శైలజలు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా?



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం బైపాస్ రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోరా అని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ బైపాస్ రోడ్డు మరమ్మత్తులో భాగంగా రోడ్డుపై దాదాపు నాలుగు నెలల క్రితం కంకర రాళ్ళను పోసి రోడ్డును పూర్తి చేయకుండానే వదిలేశారన్నారు. దీంతో వాహనదారులు నరకాన్ని చూస్తున్నారని అన్నారు. అక్టోబర్ మాసంలో కారు ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే రహదారి మరమ్మత్తు పనులను పూర్తిచేస్తామని చెప్పిన మాటలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని అన్నారు. ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేటప్పుడు కంకర వలన జారిపడి ప్రమాదానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బైపాస్ రోడ్డుపై పెద్ద వాహనాలు పోయినప్పుడు దాని వెనకాల వచ్చే ద్విచక్ర వాహనదారులు దుమ్ము దూళితో అవస్థలు పడుతున్నారన్నారు. ఇది బైపాస్ రహదారా..? లేక యమలోకానికి రహదారా..? ఇది అధికారుల నిర్లక్ష్యమా..? లేదా కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా..? అని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు, ప్రజాప్రతినిధులు చోద్యంగా చూస్తున్నారే తప్ప మరమ్మత్తులను పూర్తిచేయాలనే ఆలోచన లేకపోవడం బాధాకరమన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి బైపాస్ రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాసరి లింగస్వామి, వడ్డెబోయిన లక్ష్మీనరసయ్య, పిన్నోజు బాలా చారి, నరముల యాకయ్య, దల్వాయి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యుడికి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు విధుల నిమిత్తం వచ్చిన గిరిజన లంబాడీల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్.రాజ్ కుమార్ జాదవ్‌ను శుక్రవారం ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ అధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. పేదలకు ప్రభుత్వ వైద్యం అందించడంలో తన వంతు కృషి చేస్తున్న వైద్యుడు రాజ్ కుమార్ జాదవ్ మరింత చేరువగా వైద్యం అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జి. భీమా నాయక్, డాక్టర్ అవినాష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల అదృశ్యం





నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోనిమోడల్ స్కూల్ గుర్తూర్‌లో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులు కిన్నర కిషోర్, కిన్నెర కార్తీక్ అనే విద్యార్థులు పాఠశాలకు బుధవారం వెళ్లి తిరిగి రాకపోవడంతో వారి తల్లిదండ్రులు బంధువులలో వెతికి ఎక్కడ ఆచూకీ దొరకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రులు కిన్నెర వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు మిస్సింగ్ నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని స్థానిక ఎస్సై గంధ్రతి సతీష్ తెలిపారు.

కేయూ డిగ్రీ పరీక్షల్లో 18 మందిపై మాల్‌ప్రాక్టీస్ కింద వేటు

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో శుక్రవారం జరిగిన డిగ్రీ పరిక్షలలో మొత్తం 18 మంది విద్యార్థులను మాల్ప్రాక్టీసు కింద బుక్‌చేసినట్టు కేయూ అదనపు పరీఓల నియంత్రణాధికారులు ఆచార్య జె.మదుకర్, డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా నేరేడుగుండ త్రిదేవి డిగ్రీ కాలేజీలో 10 మంది, సాయి చైతన్య డిగ్రీ కాలేజీ లో ఒక్కరు, సత్తుపల్లి కాకతీయ డిగ్రీ కాలేజీలో ఒక్కరు, ఖానాపూర్ ఎఆర్ఎస్ డిగ్రీ కాలేజీలో ఒక్కరు, మంచిర్యాల వాగ్దేవి డిగ్రీ కాలేజీలో ఒక్కరు, బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ముగ్గురు, భవితాడిగ్రీ కాలేజీలో ఒక్కరిపై మాల్ ప్రాక్టీస్ కింద బుక్ చేసినట్లు వారు ప్రకటించారు.

రైల్వే డీఎల్ఎస్‌లో అగ్నిమాపక సిబ్బంది మాక్ డ్రిల్



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని డీజిల్ లోకో షెడ్ లో అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం అగ్ని ప్రమాద మంటలు ఆర్పే మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్యాస్, ఆయిల్, విద్యుత్ తదితర వస్తువులతో అగ్రి ప్రమాదం జరిగినప్పుడు కార్మికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ గురించి క్షుణ్ణంగా పలు విధాలుగా ప్రదర్శన చేశారు. రైల్వే షెడ్డు ఆవరణలో అగ్ని ప్రమాద సిబ్బంది మంటలు ఆర్పే విన్యాసాలు ప్రదర్శిస్తుంటే షెడ్డు కార్మికులు ఆసక్తిగా అనంతరం షెడ్డు కార్మికులతో మంటలు అర్పించే విన్యాసాలు చేయించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ అధికారి నాగరాజు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 101, లేదా నగరంలోని 8712699304 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. దీంతోపాటుగా ప్రమాదం జరిగిన స్థలాన్ని చిరునామాను క్షుణ్ణంగా గుర్తులను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ హనుమా నాయక్, ఏడిఎంఈలు భాను ప్రకాష్, నాగరా జశేఖర్, రవీంద్ర కుమార్, అగ్నిమాపక సిబ్బంది జనార్ధన్, నర సింహ, శ్రీనివాస్, రవీందర్, రవికుమార్‌లు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-మట్టెవాడ

కార్మికుల సంక్షేమమే పెద్ద పీటగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. తెలంగాణ మున్సిపల్ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ అం డ్ ఎంప్లాయిస్ యూనియన్ హన్మకొండ జిల్లా ప్రథమ మహాసభలు ఎంజీఎం ప్రాంతంలోని రాజరాజేశ్వరి కమ్యూనిటీ హాల్లో అధ్యక్షులు రాజేష్ కన్నా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర రాజన్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. అనంతరం ఎన్నికైన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కార్మికుల పక్షాన నిలబడి వారి బాగోగులు చూసుకుంటున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు ఏమైనా సమస్యలుఉంటే తనదృష్టికి తీసుకురావాలని మేయర్‌తో కలిసి సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికులకు నెలసరి వేతనాలు సక్రమంగా అందించడం జరుగుతుందని ఉద్యోగ భద్రత కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. కార్మికులకు అందే అన్ని లాభాలను అందించడం జరుగుతుందని ఏమైనా సమస్యలు ఉంటే యూనియన్ నాయకుల ద్వారా తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పడాల రామ్మూర్తి, లెల్లెల్ల కిరణ్ కుమార్, అల్వాల ఉమేందర్, అనుకూరి మహేందర్, రవితేజ, పుల్ల పున్నం చందర్, మేకల సమ్మయ్య, తాళ్ల హరిశంకర్, మట్టేడ అనిల్, ఆరోగ్యంలు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు రక్షణ కల్పించాలి : ఆర్‌పీఐ

నవతెలంగాణ-వరంగల్



రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్ ఆర్ పి ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య మాట్లాడుతూ గీసుకొండ మండలం గొరగుంట శివారులో గల సర్వేనెంబర్ 224/ఎ సర్వేనెంబర్ 95 ,82/1 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని ఆ ప్రభుత్వ భూములను పేద ప్రజలకు పంచాలని విజ్ఞప్తి చేస్తూ ముఖ్యంగా జాన్ పాక్, గరీబ్ నగర్, కీర్తి నగర్ ,లేబర్‌కాలనీ, ఎస్ఆర్‌నగర్,గొర్రెకుంటా, ధర్మారం ప్రాంతాల్లో సొంత ఇంటి స్థలం, ఇల్లు లేక గత 30 సం అద్దె ఇంట్లో కిరాయి ఉంటూ చాలీచాలని జీవితాలను సాగిస్తున్న పేదలకు సొంత ఇంటి స్థలాన్ని కేటాయించాలని అలాగే గొంకుంట శివారు (మలికుంట చెరువు 95) సర్వే నెంబర్లు 5న కొంతమంది పేదలు గుడిసెలు వేసుకుంటే అది పట్టా భూమి అని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ప్రజలపై దాడులు చేయడానికి ప్రయత్నించారు. ఈ విషయాన్ని వెంటనే గీసుకొండ తహసిల్దార్ దష్టి తీసుకపోవడం జరిగింది. ప్రభుత్వం వెంటనే రీ సర్వే చేసి ప్రభుత్వ భూములను జీవో నెంబర్ 58,59 ఆధారంగా పేద ప్రజలకు పంపిణీ చేయాలని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వ భూమిని అక్రమకబ్జా గురి కాకుండా చూడాలని భూ అక్రమ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతు న్నాము. ఈ క్రమంలో రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య, రాష్ట్ర నాయకులు కొండ్ర కుమారస్వామి, నలిమిల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నవతెలంగాణ-సుబేదారి

వరంగల్ ప్రెస్ క్లబ్ ను ఆదర్శవంతం గా తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ని కొత్తగా ఎన్నికైన వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటి సభ్యులు తన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు కమిటీ సభ్యులను కలెక్టర్ కు పరిచయం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు సంబందించిన సమస్యలను పరిష్కరించడానికి అన్ని చర్యలు తీసుకొంటామని అన్నారు.కమిటీ సభ్యులు సమిష్ఠిగా కలిసి మెలసి పనిచేసి ప్రెస్ క్లబ్‌కి ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకొని రావాలని సభ్యులకు సూచించారు. డీపీఆర్వో లక్ష్మణ్, కార్యాలయ సిబ్బందితో ప్రెస్ కు సంబంధించిన విషయాలను సమన్వయం చేసుకోవాల్సిం దిగా సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,సెక్రటరీ సదయ్య, ట్రెజరర్ అమర్, ఉపాధ్యక్షులు,జాయింట్ సెక్రెటరీలు,ఈసిలు పాల్గొన్నారు.

కూలీల కొరత తీస్తున్న బీహారీలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

గతంలో సరైన వర్షాలు లేక నీరు సమద్ధిగా లేక హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలవాసులు ఇతర ప్రాంతాలకు కూలికి వెళ్లేవారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, సమృద్ధిగా నీరు లభించి రెండు పంటలు పండుతున్నాయి. కాగా మండలంలో 24750 ఎకరాల వ్యవసాయ సాగు యోగ్యమైన భూమి ఉంది. ఇందులో 9500 ఎకరాల్లో పత్తి, 9250 ఎకరాల్లో వరి, మిగతా మొక్కజొన్న, మిర్చి, కూరగాయ పంటలు పండిస్తున్నారు. ఈ సంవత్సరం కూలీల కొరత వల్ల నాట్లు ఆలస్యమయ్యాయి. ఈ క్రమంలో ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, కలకత్తా, నుంచి కూలీలు వలస వచ్చి కూలీల కొరత తీరుస్తున్నారు. వాస్తవంగా యాసంగిలో డిసెంబర్ 31 వరకే నాట్లు పడితే మార్చి 30 వరకు కోతలు పూర్తయి వడ్లు మర పట్టిస్తే నూక శాతం తక్కువ వస్తుంది.

మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి







నవతెలంగాణ-కాజీపేట

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనాలు ప్రభుత్వం చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ ఖాజిపేట్ మండల అధ్యక్షులు దోమ పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాజీపేట తాసిల్దార్ కార్యాలయంలో అధికారులకు వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షల మంది స్కీమ్ వర్కర్లు గత 40 సంవత్సరాలు పని చేస్తు న్నారు. స్కీమ్ ద్వారా ప్రభుత్వ సేవలను గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంతాలలో పేదలకు అందించడంలో కార్మికులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే అత్యధిక మంది ఉన్నారు. అత్యంత కీలక పథకాల నిర్వహణలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ఆకాశన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, చాలీచాలని వేతనాలతో స్రీమ్ వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పని భారంతో ఇబ్బందులకు గురవుతున్నారు. దేశవ్యాప్తంగా స్కీమ్ వర్కర్లు సమస్యల పరిష్కారం కోసం సిఐటియు పోరాటాలు నిర్వహించింది. పోరాటాలు ఫలితంగా 2013 మేలో 45 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం , ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీమ్ ప్రైవేటీకరణ ఆపాలని తీర్మానం చేసిందన్నారు. నిర్ణయం జరిగి 8 ఏండ్లు దాటుతున్న కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో స్కీమ్ వర్కర్లు ప్రపంచంలో ఆకలితో అలమటిస్తున్న 121 దేశాలలో ఐసిడిఎస్, ఎండిఎంఎస్, ఎన్హెచ్ఎం స్కీమ్ ప్రైవేటీకరణ ఆపాలని. బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి, స్కీమ్ వర్కర్లందరినీ పర్మినెంట్ చేస్తూ, 45వ ఐఎల్సి సిఫారసుల ప్రకారం స్కీమ్ వర్కర్లందరికీ కనీస వేతనం 26000 చెల్లిస్తు. స్కీమ్ కార్మికులకు నెలకు 10000లు పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ సామాజిక భద్రతా చర్యలను అమలు చేస్తూ 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకోని స్కీమ్ వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ, రాజ్యలక్ష్మి, సమతా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న నిర్వాహకులకు సీఎం కేసీఆర్ ప్రకటించిన 3000 రూపాయల గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డి. రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల పరిధిలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులతో కలిసి శుక్రవారం ఎమ్మార్సీ ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మామిడి రాధమ్మ, కార్యదర్శి తడక మౌనిక, కార్మికులు స్వరూప, నర్మదా, కమలమ్మ, శారద, లక్ష్మీ, సుజాత, పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించి వీరిని కార్మికులకు గుర్తించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా సహయ కార్యదర్శి ఎన్.రజిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ ఎమ్మార్వో కు వివిధ డిమాండ్ ల్లా తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రజిత మాట్లాడుతూ దేశంలో మన రాష్ట్రంలో లక్షల మంది స్కీమ్ వర్కర్లు గత 40 సం?లకు పైగా పని చేస్తున్నా రన్నారు. ఈ స్కీమ్ ద్వారా ప్రభుత్వ సేవలను గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంతాలలో ఉన్న అత్యంత పేదలకు అందించడంలో ఈ కార్మికులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నా రన్నారు అయినా కేంద్ర ప్రభుత్వం వీటిని అమలు చేయకపోవడం వల్ల స్కీమ్ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నార అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీమ్లను నిర్వీర్యం చేసే అనేక ప్రయత్నాలు చేస్తున్నద అన్నారు. ఈ నష్టదాయకమైన నిర్ణయాలు అమలు జరిగితే స్కీమ్ వర్కర్ల ఉపాధితో పాటు పేద ప్రజలకు స్కీమ్ ద్వారా అందుతున్నసేవలు దూరమవుతాయి. ప్రపంచంలో ఆకలితో అలమటిస్తున్న 121 దేశాలలోఐసిడిఎస్, ఎండిఎంఎస్. ఎన్హెచ్ఎం తదితర స్కీమ్ ప్రైవేటీకరణ ఆపాల అన్నారు. స్కీమ్ వర్కర్లందరినీ పర్మి నెంట్ చేయాల అన్నారు.

45వ ఐఎల్ సి సిఫారసుల ప్రకారం స్కీమ్ వర్కర్లందరికీ కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి.స్కీమ్ పర్వర్లందరికీ నెలకు రూ. 10వేలు పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ మొదలైన అన్ని సామాజిక భద్రతా చర్యలను అమలు చేయాలి,అన్ని రాష్ట్రాల్లోని వివిధ రకాల స్కీమ్ వర్కర్లకు ఒకే విధమైన సర్వీస్ రూల్స్ ఉండాలి, 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవా అన్నారు .స్కీమ్ వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలి. ఈ కార్యక్రమంలో సరోజ ,సుశీల రమ ,వినోద తదితరులు పాల్గొన్నారు.

పలు క్యాలండర్‌ల ఆవిష్కరణ

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ మరిపెడ నందు పిఆర్‌టియు టిఎస్ 2023 మరిపెడ మండల టేబుల్ క్యాలెండర్‌ను పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియు రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్, బాధ్యులు రామ్మోహన్, కరుణాకర్, నగేష్ శంకర్,ప్రేమ్ సాగర్,భీమా లెనిన్, నామ, సురేష్, ప్రకాశ్, సునిత, భరత్, సజన, రజిత, విజయలక్ష్మి, శౌరి, తదితరులు పాల్గొన్నారు

పెద్దవంగర : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో పీఆర్టీయూ టీఎస్ క్యాలెండర్, డైరీని మండల అధ్యక్షుడు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో రాష్ట్ర బాధ్యులు భూసాని సోమయ్య, సంకెపల్లి ప్రభాకర్ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్ కుమార్‌లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ పీఆర్టీయూ ముందుంటుందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి పీఆర్టీయూ కృషి చేస్తుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి రమేష్, జిల్లా బాధ్యులు సురేష్ కుమార్, అంజయ్య, యాకుబ్ పాషా, వెంకన్న, నాయకులు రవి, రాజేష్, శ్రీధర్, హైమ, సువర్ణ, నరేందర్ రెడ్డి, రమేష్, కవి రాజు, సత్యనారాయణ, బుచ్చయ్య పాల్గొన్నారు.

మీడియా పాత్ర కీలకం : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మానుకోట టైమ్స్ ఎలక్ట్రాన్ మీడియా 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను సీఈఓ బొడ్డు అశోక్, పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీడియాలో పోటీతత్వం పెరిగిందనీ, ఆ పోటీతత్వంలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. సమాజంలో మార్పు కోసం మీడియా కృషి చేయాలనీ, సమస్యలను వెలికి తీయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, బానోత్ వెంకన్న, కనుకుంట్ల వెంకన్న, బోనగిరి లింగమూర్తి,సర్పంచ్ చింతల భాస్కర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ ముజీబ్, ఉపేందర్, అనిల్, సోమయ్య, వీరన్న, వెంకన్న పాల్గొన్నారు.

నెల్లికుదురు : యుటిఎఫ్ క్యాలెండర్‌ను మండల కేంద్రంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జంపయ్య శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న, యాకేందర్, చైతన్య, శ్రీవాణి, భాస్కర్, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : టీఎస్ యుటిఎఫ్ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం యుపిఎస్ నాయకపల్లి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల్ నోడల్ హెచ్ఎం చీర బిక్షపతి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దనసరి రమేష్, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి తేజవత్ రవీందర్,కాకా నర్సయ్య, పి.సూర్యనారాయణ, అనిల్ కుమార్, ప్రభాకర్, యాకాంతం, స్వామినాధన్, వీర్య, కుసుమ కుమారి, పాఠశాల హెచ్ఎం యాకయ్యలు పాల్గొన్నారు.

గూడూరు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల క్యాలెండర్‌ను తాసిల్దార్ ఎమ్ అశోక్ కుమార్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ రఫీలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది డిటి నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ సూరయ్య, ఏఎస్ఓ సుమలత, ఎస్‌టిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ చుక్కారావ్ పాల్గొన్నారు.











చిల్పూర్‌గుట్ట అభివృద్ధికి వినతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ పరిధిలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి (చిల్పూర్ గుట్ట) ఆలయ అభివృద్ధి కోసం రూ.38.40కోట్ల నిధులు మంజూరు చేయాలని, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యే రాజయ్య సూచన మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇందుకుగానూ కుడా చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్ పాల్గొన్నారు.

పెద్ద చెరువు తైబంధి వాయిదా

నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువు తై బంధి ఈ నెల 9వ తేదీకి వాయిదా పడినట్లు తహశీల్దారు ఈ.రాము తెలిపారు. ఇరిగేషన్ ఎఈ వంశీ, పెద్ద చెరువు ఆయకట్టు రైతులతో నిర్వహించిన తై బంధి చర్చలలో ఆయకట్టు రైతులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడంతో మరోమారు రైతులతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

స్థానికంగా ఉండని వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి: కెవిపీఎస్

నవతెలంగాణ-నరసింహులపేట

నరసింహుల పేట మండలంలో కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ హాస్టల్ వార్డెన్ స్థానికంగా ఉండకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల బాగోగులు చూడకుండా సమయపాలన పాటించకుండా తన ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల విద్యకు, ఆహారాలకు శాపంగా మారిందని, ప్రభుత్వ వార్డెన్ స్థానికంగా ఉండకుంటూ విద్యార్థుల భవిష్యత్తు కొరకు స్టడీ అవర్స్ నిర్వహించి రుచికరమైన ఆహారాన్ని మూడు పూటలు అందించాలి. కానీ ఇక్కడ అవేమీ పట్టించుకోకుండా దానికి విరుద్ధంగా వంట వండే బియ్యంలో కోతులు మలమూత్ర విసర్జనలు చేసిన వాటిని మరియు బల్లులు పడినటువంటి బియ్యం కడిగి వండించడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటుందని, జ్వరాల బారిన పడుతున్నారని, స్థానికంగా ఉన్నటువంటి వాష్ రూంలు కూడా ఏ ఒక్కటి కూడా సరిగా లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు అమలు చేసే మెస్ మెనూ ఇక్కడ పాటించిన దాఖలాలు ఒక్కటి కూడా లేదని, ఇక్కడ పనిచేసే అటువంటి హాస్టల్ వార్డెన్ పై అనేక ఆరోపణలు ఉన్నా కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం గమనార్హం అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి సమయపాలన పాటించని, స్థానికంగా ఉండనటువంటి హాస్టల్ వార్డెన్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కెవిపిఎస్ పక్షాన కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్, చైల్డ్ రైట్స్ ఫోరం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ గండి మనోజ్ కుమార్, నకిరకంటి స్వామి, విద్యార్థులు విగ్నేష్, యాకూబ్, జగన్ ,శరత్ హేమంత్, పాల్గొన్నారు.



పశుమిత్రులకు వేతనం నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న పశుమిత్రులకు వేతనం నిర్ణయించి, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొడెపాక యాకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పశుమిత్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కంకణాల స్వప్న ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ పూల్ సింగ్ అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుంచి, ఎలాంటి వేతనం తీసుకోకుండా పశు వైద్య ఆరోగ్య శాఖలో పశువులకు సేవలందిస్తున్నారని తెలిపారు. రైతులకు సంబంధించిన పశువులకు ఆరోగ్య సమస్య సమాచారంతో వ్యాధి నిరోధక చర్యలు చేపడుతున్నారని, కాగా ఎక్కువ సంఖ్యలో మహిళలే సేవలు అందిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పశు మిత్రలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వేతనం అందించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మునిగల మణీల, చింత కోమల, రుద్రపు నిర్మల, స్రవంతి, శ్యామల పాల్గొన్నారు.

రఘునాథపల్లి : పశు వైద్య ఆరోగ్య శాఖలో పశు మిత్రులుగా సేవలందిస్తున్న వారిని గుర్తించి ప్రభుత్వం వేతనాలు ఇవ్వాలని లిసిఐటియు మండల కన్వీ నర్ పొదల నాగరాజు పశు మిత్ర జిల్లా అధ్యక్షులు మంగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో పశు మిత్రలకు వేతనం నిర్ణయించి పని భద్రత కల్పించాలని వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ గారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఎలాంటి వేతనం తీసుకోకుండా పశు వైద్య ఆరోగ్య శాఖలో పశువులకు సేవలందిస్తున్నారని తెలిపారు. రైతులకు సంబంధించిన ఆవులు. గేదెలు, గొర్రెలు, మేకలు జంతువుల ఆరోగ్య సమస్యలను రాత్రి అనక పగలనక రైతులు పిలవగానే వెళ్లి వ్యాక్సిన్లు. టీకాలు. నట్టల మందులు. వ్యాధి నివారణ చర్యలు చేపడుతున్నారని ఇందులో ఎక్కువ మంది మహిళలే ఉన్నారని, ప్రభుత్వం వారితో వెట్టిచాకిరి చేయించుకుంటుందన్నారు. ఇప్పటికైనా పశుమిత్రులను గుర్తించి వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రంగాపురం మహెందర్, కడారి ఐల్లయ్య, సంధ్య మంజుల, సరల తదితరులు పాల్గొన్నారు.




బీజేపీని బలోపేతం చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర

బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు ఆధ్వర్యంలో బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. పార్టీని బూత్ స్థాయిలో నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పోకడలను ప్రజలకు వివరించాలన్నారు. అహర్నిశలు పార్టీ కోసం నిస్వార్థంగా పని చేసే కార్యకర్తలు బీజేపీ పార్టీకి మాత్రమే సొంతమని అన్నారు. బీజేపీ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాయిని రవి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తలారి సోమయ్య, పయ్యావుల అనిల్, గణపురం బిక్షపతి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలోని దంతాలపల్లి సూర్యాపేట ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపులు ఉన్నటువంటి అక్రమ కట్టడాలను గ్రామపంచాయతీ, పోలీసు సిబ్బంది సహకారంతో శుక్రవారం కూల్చివేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం రోడ్డు వెడెల్పు చేశారు. ప్రయాణికులకు, వాహనదారులకు సౌలభ్యం కోసమే గతవారం రోజుల క్రితం నోటీసులు ఇచ్చి పంచాయతీ అధికారి ఆదేశానుసారం రోడ్డును ఆక్రమించినటువంటి అక్రమ కట్టడాలని కూల్చివేసినట్లుగా పంచాయతీ కార్యదర్శి తెలిపారు.బాధితులు మాత్రం ఒకవైపు మాత్రమే కట్టడాలను కూల్చివేయడం రెండోవైపు లేదా అంటూ ఆరోపణ చేస్తూ రోడ్డుపై బైఠాయించి కొద్దిసేపు ఆందోళన చేయగా రెండోవైపు వారికి కూడా నోటీసులు అందజేశారు. సాయంకాలం కావడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందని కూల్చివేతలు ఆపామని అధికారులు అన్నారు. శనివారం ఉదయం మరోవైపు ఉన్నటువంటి అక్రమ కట్టడాలను కూడా కూల్చివేస్తామని పోలీసు, రెవెన్యూ పంచాయతీ అధికారులు తెలియజేయడంతో ఆందోళన కారులు ఆందోళన విరమించారు.